

# ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

16 పేజీలో

● అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*

జిల్లాలో నీటి సౌకర్యం గల రైతులు అందరూ ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ముందుకు రావాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సూచించారు. గురువారం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖకు సంబంధించిన జనగామ మండలం ఎల్లంలలోని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్, ఆయిల్‌ఫామ్ నర్సరీని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ




వరంగల్ ప్రభాతవార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 14, జూన్ 2024 | 16 పేజీలు




2 లో..

# పాఠ్యపుస్తకాల పంపిణీకి బ్రేక్

- తెలుగు పాఠ్యపుస్తకాలపై గందరగోళం
- ముందుమాట పేజీలో మాజీ సిఎం కేసిఆర్, గత మంత్రులు, అధికారుల పేర్లు
- పుస్తకాలు వెనెక్కి తీసుకోవాలని హుకుం జారీ ?

*నెల్లికుదురు, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలు పున:ప్రారంభం రోజే విద్యార్దులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాలని అప్రమత్తమై అదే క్రమంలో పాఠశాలలకు ముందస్తుగా పాఠ్య పుస్తకాలు, వర్కుబుక్‌లను సరఫరా చేసి పున: ప్రారంభం రోజునుండే 1 నుండి 10వ తరగతి విద్యార్ధి,విద్యార్ధులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.కాగ గత తొమ్మి దేండ్లుగా తెలంగాణ ప్రభుత్వ సిఎం కేసిఆర్‌గా ఉండటం విధితమే. ప్రస్తుతం పాత ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం రావడం,ముఖ్యమంత్రి మారటం ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి అయ్యాడు అన్న విషయాలను మర్చి పోయ్యారో ఏమో అధికారులు..అధికారులు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన





8 లో..

- ప్రతి పేదవాడికి ఉచిత విద్యను అందిస్తాం
- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్‌గా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు స్ఫూర్తి
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క

*ములుగు, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు మండలంలోని బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి 2024, 2025 విద్యా సంవత్సరంలో విద్యార్ధులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేద విద్యార్ధులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులకు విద్యా బోధన జరుగుతుందని పాఠశాల విద్యార్ధులకు ఉచితంగా ఏకరూప దస్తులు, పాఠ్య పుస్తకాలు, ఉచిత భోజనం, సిఎం బ్రేక్ ఫాస్ట్, ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్ధులకు ఉచిత వసతి తో పాటు కాస్మొటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందని, విద్యతోనే విద్యార్ధులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు

# ధరణి పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించాలి

16 పేజీలో

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**


*మహబూబాబాద్, ప్రభాతవార్త*

ధరణిలో ఉన్న పెండింగ్ ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ

# 'ప్రైవేట్' దందా



ప్రారంభమైన ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ..




- ఇష్టానుసారంగా ఫీజుల వసూళ్లు
- పుస్తకాలు, స్టేషనరీ మావద్దే కొనాలనే నిబంధన
- విద్యాహక్కు చట్టానికి తూట్లు
- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు
- అయోమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు

2 లో..

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ ప్రారంభమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల దోపిడీకి హద్దు అదుపు లేకుండా పోతోంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉత్తమ విద్యను అందించాలన్న తపనను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజులను ఇష్టం వచ్చినట్లు పెంచి వసూలు చేస్తున్నారు.

# పాఠ్యపుస్తకాల పంపిణీకి బ్రేక్..!

మొదటి పేజీ తరువాయి :

మర్చిపోయ్యారో ఏమో అధికారులు..అధికారులు పుస్తకాలను ప్రచురించే టప్పుడు పాఠ్యపుస్తకంలో పొందుపర్చే మొదటి పేజీ ముందుమాటను మార్చకుండ నిర్లక్ష్యంతో విద్యాశాఖ ప్రింట్ చేయడంతో గందరగోళపరిస్థితి నెలకొంది.వారు ముద్రించిన ముందుమాట ముఖ్యమంత్రిగా కేసిఆర్‌తోపాటు పలువురు పాత మంత్రులు,విద్యాశాఖలో ఉన్న అధికారుల పేర్లు ప్రింట్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.కాగ ముందుమాట చాప్టర్ వివాదం కావడంతో ఆ పుస్తకాలన్నీ వెనెక్కి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ అదేశాలు జారీ చేసిన క్రమంలో పాఠ్యపుస్తకాలను వెనెక్కి తీసుకుని ప్రస్తుత ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ముందుమాట పేజిని ముద్రించిన అనంతరం తెలుగు పాఠ్యపుస్తకాలతోపాటు కొన్ని వర్కుబుక్సు లను ఇవ్వనున్నట్లు సమాచారం కాగా,పాఠ్యపుస్తకాలు వెనెక్కి తెప్పించుకునే ప్రయత్నంలో ప్రస్తుతం అధికారులు నిమగ్నమై ఉన్నారు.కాగ ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓను వివరణ కొరటానికి ఫొన్లో సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడంతో, స్థానిక ఎంఈఓ గుగులోతు రామును వివరణ కోరగా 'ప్రభాత వార్త' తో ఆయన మాట్లాడుతూ....పాఠ్యపుస్తకాలు అన్నింటిలో ఏ సమస్య లేదు కానీ ఒక్క తెలుగు పాఠ్యపుస్తకాలు 1వ తరగతి నుండి 10వ తరగతిలో మాత్రము పాత ముఖ్యమంత్రితోపాటు పలువురు పాత మంత్రులు, పాత అధికారుల పేర్లు ఉన్నాయి,ఈ క్రమంలో ఇప్పటికే పాఠ శాలలకు, పాఠశాలల ద్వార విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినప్పటికి తిరిగి వెనెక్కి తెప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాం,దీనికి తోడు కొన్ని వర్కుబుక్కుల్లో పై సమస్య ఉంది కానీ అవవర్కుబుక్సు మాకు రాలేదు,మేము పంపిణీ చేయలేదు.కొత్త పుస్తకాలు వచ్చిన తరువాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంపిణీ ఎప్పుడు చేయాలనే ఉత్తర్వుల కోసం వేచిచూస్తాం.

# 'ప్రైవేట్' దందా

మొదటి పేజీ తరువాయి :



గవర్నింగ్ బాడీ ద్వారా ఫీజులు నిర్ణయించి, అందరికీ కనిపించేలా పట్టికపైన ఉంచాల్సి ఉన్నా అదెక్కడా అమలు కావడం లేదు. పాఠశాలల్లో పుస్తకాలు, స్కూల్ డ్రెస్‌లు అధిక ధరలకు విక్రయించరాదని ఇప్పటికే విద్యాశాఖ ఆదేశించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పైగా ఇవన్నీ తమ వద్దే కొనాలని తల్లిదండ్రులకు ఒత్తిడి చేస్తున్నారు. ఫీజుల నియంత్రణపై ప్రశ్నించేవారు లేకపోవడంతో యాజమాన్యాలు ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నాయి. జిల్లా పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నాయంటూ ప్రతి ఏడాది విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక



ఫిర్యాదులు వస్తున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

**నిబంధనలకు నీళ్లు..**

ప్రతి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం గుర్తింపు పొందే సమయంలో ఒక ట్రస్టును ఏర్పాటు చేసుకొని తద్వారా గుర్తింపు పొందాలి. ఒక గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేసి అందులో ఒక ఉపాధ్యాయుడిని,



ప్రధానోపాధ్యాయుడిని, పాఠశాల కరస్పాండెంట్‌ను, చైర్మన్‌ను, ఇద్దరు పేరెంట్స్ ను నియమించాలి. గవర్నింగ్ బాడీ ద్వారా ఫీజులు ఎంత వసూలు చేయాలో నిర్ణయించి ఆ ఫీజుల వివరాలను అందరికీ కనిపించేలా పట్టికపైన ఉంచాలి. జిల్లాలోని ఒక్క పాఠశాల కూడా పట్టిక పైన ఫీజును డిస్‌ప్లే చేయడం లేదు. గవర్నింగ్ బాడీలో పాఠశాల యాజమాన్యానికి అనుకూలమైన వారిని సభ్యులుగా చేర్చి గవర్నమెంట్ బాడీ తతంగాన్ని మమ అనిపిస్తున్నారు. యాజమాన్యాన్ని, ఫీజులను నియంత్రించే వారు లేక, ప్రశ్నించేవారు లేక వారి ఇష్టానుసారం ఫీజులను వసూలు చేస్తున్నారు.

**ప్రభుత్వ బడికా..ప్రైవేటుకా..?**

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. దీన్ని ప్రైవేట్ పాఠశాలల యజమానులు అనుకూలంగా మలుచుకుంటూ ఫీజులను ఏటికెడు వేల రూపాయలు పెంచుతున్నారు. సగటు కూలి సైతం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నారు. తాము పడుతున్న విధంగా భవిష్యత్తులో తమ పిల్లలు కష్టపడకూడదని ప్రైవేటు విద్యకు మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వ బడులలో అన్ని ఉచితంగా కల్పిస్తున్నా, ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మోయలేని ఫీజుల భారం ఒకవైపు పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ విద్యావ్యవస్థ మరో వైపు తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రభుత్వం తరఫున పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం అందుతున్న.. విద్యా బోధన చేయడానికి తగినంత స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం, కనీస సౌకర్యాలు కల్పించడపోవడం.. ప్రభుత్వ బడులు ఏ ఏటికిఆయేడు బలహీనం అవుతున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్ల వెలుస్తున్నాయి. భారీగా ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడం లేదు. బోధనకు అర్హులైన ఉపాధ్యాయులు, బోధన పరికరాలు, ఫర్నిచర్, ఆటస్థలం, గ్రంథాలయం, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటివి ఎక్కడ కనిపించవు. ఒక్కో సెక్షన్‌లో 40 నుంచి 50 మంది విద్యార్థులు ఉంటారు. దీంతో ప్రతి విద్యార్థిలపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టే ఆస్కారం లేకుండా పోయింది. అలాగే శబ్ద కాలుష్యం తీవ్రంగా ఉండే రోడ్ల పక్కన చిన్నచిన్న అద్దె ఇళ్లల్లో పాఠశాలలను నడిపిస్తున్నారు. టీచర్లకు బీఈడీ, డీఈడీ వంటి శిక్షణ కోర్సు లేకుండా తక్కువ వేతనంతో నియ మించుకుని బోధన సాగిస్తునారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యావ్యవస్థను మెరుగు పరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యావేత్తలు కోరుతున్నారు.

కళాశాల విద్య ఫీజులపై ప్రభుత్వం నియంత్రణ ఉండటం, పాఠశాల స్థాయి విద్య ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసరంగా వసూలు చేస్తున్నాయి. జిల్లాలోని అన్ని మండలాలలో ప్రతి ఏడాది అధిక ఫీజుల వసూళ్లపై ప్రైవేట్ పాఠశాలలపైన అధిక ఫిర్యాదులు విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి వస్తున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**అమాంతం పెంచేశారు..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పేరుపొందిన ప్రైవేట్ పాఠశాలు ఫీజులను అమాంతం పెంచేసాయి. గత ఏడాది ఉన్న ఫీజులకు 25 నుంచి 30 శాతం పెంచారు. నర్సరీ చదివే విద్యార్థికి ఇంజనీరింగ్ స్టూడెంట్‌కు అయ్యే ఖర్చును మరిపిస్తున్నాయి. ఫీజుల పెంచడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అతిక్రమిస్తే ఫిర్యాదు చేయండి : వాసంతి, వరంగల్ డీఈఓ**

నిబంధనలకు అతిక్రమించిన.. అధిక ఫీజులు వసూలు చేసిన.. పట్టిక



పైన ఫీజుల డిస్‌ప్లే చేయకపోయినా ప్రైవేట్ పాఠశాలలపై శాఖపరమైన చర్యలు తప్పవు. పుస్తకాలు, యూనిఫాంల వంటివి పాఠశాలల్లో విక్రయించ వద్దని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించ బోం. పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు అతిక్రమిస్తే విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక మండల విద్యాధికారికి గానీ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలి.

## శిథిలావస్థ భవనాలకు హెచ్చరిక నోటీసులు జారీ

### వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### గ్రేటర్ వరంగల్ సిటీ ప్లానర్ బి.వెంకన్న

*పోచమ్మ మైదాన్, జూన్ 13, ప్రభాతవార్త*





గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ ఆశ్విని తానాజీ వాకడే ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ సిటీ ప్లానర్ బి.వెంకన్న నేతృత్వంలో నగరంలోని శిథిలావస్థకు చేరిన పాత భవనాలకు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో గురువారం నోటీసులు జారీ చేశారు. హెచ్చరిక స్టిక్కర్లను కూడా అటించారు. గతంలో నగరంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని శిథిలావస్థకు చేరిన భవన యాజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పూర్తిగా శిథిలావస్థకు చేరిన భవనాలు అలాగే నివాసం ఉంటున్న ఇండ్లను ఖాళీ చేయడం లేదా యాజమానులే స్వయంగా తొలగించుకోవాలని లేని పక్షంలో బల్దియా టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ఆ భవనాలు తొలగించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం ఈ వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందుచేత యాజమానులు ఆపార్టుమెంట్‌లోని సెల్లార్‌లో ఉన్న విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాలు, యంత్రాలు, పవర్ పాయింట్ బోర్డులను వరద నీరు చేరనంత ఎత్తులో ముందుగానే అమర్చుకోవాలని సూచించారు. అలాగే నగరంలో పలుచోట్ల నిర్మాణంలో ఉన్న అపార్టుమెంట్ యాజమానులు ముందుస్తు చర్యల్లో భాగంగా సెల్లార్‌లోకి వరద నీరు చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## స్వామి వారి హుండీ ఆదాయం రూ.57 లక్షలు

*నార్కట్‌పల్లి, జూన్ 13 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గత 78 రోజులుగా భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను గురువారం ఆలయ ఆవరణలోని స్వామి వారి మహామండపంలో లెక్కించారు.అమ్మవారి హుండీ ఆదాయం రూ.11,38,720/- , గట్టుపైన అమ్మవారి హుండీ ఆదాయం రూ.45,74,380/- మొత్తం రూ.57,13,100/- లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.మహేంద్రకుమార్, దేవాదాయ శ్రాఖ డివిజన్ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహించిన హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్‌డిఎఫ్‌సి నల్లగొండ బ్రాంచి సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంప్కిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు అభినందనయం

### మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

*నల్గొండ అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త*

నలగొండ పట్టణంలోని శివాజీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పంప్కిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను గురువారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంప్కిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ స్కూల్ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. నల్గొండలో మొదటిసారిగా ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేయడం వలన పట్టణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చిన్నపిల్లలకు మెరుగైన వసతులతో పాటు చిన్నతనంలోనే పాఠశాలను ఆకర్షించే విధంగా పాఠశాలలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. క్యాంపస్‌లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు తరగతులను అందిస్తూ పాఠశాల తర్వాత కార్యకలాపాలను కూడా అందిస్తున్నామన్నారు. శివాజీ నగర్, నల్గొండ పట్టణం చుట్టుపక్కల ప్రాంతాలలోని ఆసక్తిగలవారిని స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, 39 వ వార్డు కౌన్సిలర్ దాసరి సాయికుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# గుడుంబా విక్రయిస్తే చర్యలు తప్పవు

గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త

గుడుంబా తయారు చేసినా, విక్రయించినా సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని గూడూరు ఎస్ఐ సిహెచ్ నగేష్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గుడుంబా దాడుల్లో భాగంగా గూడూరు మండలంలోని పూల్‌సింగ్‌తండా, చిర్రకుంటతండాలలో కూడా పోలీసులు గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తాండావాసులను సమావేశ పరచిన ఎస్ఐ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. దాడులు సందర్భంగా 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడంతో పాటు అమ్మకాల కొరకు కాచి సిద్ధంగా ఉంచిన 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఇందుకు భాధ్యులైన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో గూడూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### కొత్తగూడ మండలంలో....

కొత్తగూడ మండలంలో కూడా అక్కడి ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో గురువారం గుడుంబా దాడులు నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి, రౌతుగూడెం గ్రామాలలో ఈ గుడుంబా దాడులు నిర్వహించడం జరిగిందని, ఆయా గ్రామాల్లో గుడుంబా కాచేందుకు సిద్ధంగా ఉంచిన 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇందుకు భాధ్యులైన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఫలితాల ప్రగతి అభినందనీయం

గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయమని, ఇందుకు గురుకులం ప్రత్యేకాధికారి సునిత చేస్తున్న కృషి అభినందనీయమని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య అన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం జరిగిన తుడుందెబ్బ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత విద్యా సంవత్సరంలో ఈ గురుకులం నుండి ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి గురుకులానికి మంచి పేరు తెచ్చారన్నారు. గురుకులం అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రగతికి గురుకులంలో ప్రత్యేకాధికారి, సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గురుకులం అభివృద్ధిలో తాముకూడా పాలుపంచుకుంటామన్నారు. అదేవిధంగా తప్పుడు ధృవపత్రాలతో అధికారులను తప్పుదోవ పట్టించి గురుకులంలో గత కొన్నేళ్లుగా ఉద్యోగం



చేస్తున్న ఉద్యోగిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, ఆ ఉద్యోగిని విధుల నుండి తొలిగించాలని కూడా ఆయన డిమాండ్ చేసారు. అధికారులు వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోని పక్షంలో తుడుందెబ్బ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో బత్తుల రామన్న, పూనెం యాకయ్య, ఈసం గణేష్, పూనెం మునేందర్, చిన్నవీరస్వామి, సురేష్, చంద్రం, లోకేష్, రాజు, సాయి, వరుణ్ పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

### రూ.10.44 లక్షల ఆదాయం

గూడూరు, జూన్ 13, ప్రభాతవార్త

గూడూరులోని ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం వాహనాల బహిరంగ వేలం నిర్వహించారు. ముందుగా ప్రకటించిన విధంగా ఈ వాహనాల వేలాన్ని ఎక్సైజ్ అధికారులు నిర్వహించగా గూడూరు, నర్సంపేట, భూపాలపల్లి, మహబూబాబాద్, హన్మకొండ ప్రాంతాల నుండి తరలివచ్చిన పలువురు వేలంలో పాల్గొన్నారు. వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.10.44 లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత సంవత్సర కాలంగా నల్లబెల్లం, గుడుంబా అక్రమరవాణాకు సంబంధించి నమోదైన వివిధ కేసులలో సీజ్ చేసి ఉంచిన వాహనాలను దశలవారీగా బహిరంగవేలం వేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఒక లారీ, వ్యాన్, టాటా మాక్సి మోతో పాటు పలు ద్విచక్రవాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి



కిరణ్ సమక్షంలో జరిగిన ఈ బహిరంగ వేలం ప్రక్రియలో 29 వాహనాలు వేలం ద్వారా పాటదారులు కొనుగోలు చేయగా వాటి అమ్మకం ద్వారా రూ. 8.88 లక్షలు, జిఎస్‌టి రూపంలో రూ. 1.56 లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకూరినట్లు సిఐ తెలిపారు. ఈ బహిరంగ వేలంలో ఎస్ఐ రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవెన్యూ ప్లాంటేషన్, సెంట్రల్ మీడియస్‌లపై శ్రద్ధ వహించండి

**అవెన్యూ ప్లాంటేషన్, సెంట్రల్ మీడియస్‌లపై శ్రద్ధ వహించండి**

**నగర మేయర్ గుండు సుధారాణి**

పోచమ్మ మైదాన్, జూన్ 13, ప్రభాతవార్త

అవెన్యూ ప్లాంటేషన్ సెంట్రల్ మీడియన్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగర మేయర్ గుండు సుధారాణి హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఉద్యాన వన విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో విరివిగా మొక్కలు నాటటడంపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచనల మేరకు లక్ష వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బల్దియా పరిధిలో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు. మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా హెచ్ఎండిఎ, అటవీ శాఖల ద్వారా హైదరాబాద్ నుంచి పెద్దమొక్కలు జిడబ్ల్యుఎంసికు కేటాయించారని, వాటిని నగరంలో ఉన్న ప్రధాన రహదారుల్లో నాటేలా ప్రణాళికలు ప్రకారం ములుగు, నర్సంపేట, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు, చింతల్ వైపు మార్గాలతో పాటు కడిపికొండ ప్రాంతంలో మీడియన్‌లలో అవెన్యూ మొక్కలు పెంచేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు పండ్ల, పూలమొక్కలతోపాటు సరస్వతి ఆకు, కరివేపాకు, హైబ్రీడ్ గులాబీ వంటి మొక్కలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ మొక్కలను బల్దియా నిర్వహిస్తున్న 8 నర్సరీల్లో పెంచాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో విస్తృతంగా మొక్కలు నాటి నగరాన్ని పచ్చదనంతో కళకళలాడే నగరంగా తీర్చిదిద్దాలని మేయర్ సూచించారు. సమావేశంలో హార్టి కల్చర్ అధికారి రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి, ప్రియాంక, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### -జూన్ 19న ఆర్టీసి ఉద్యోగుల మౌన ప్రదర్శన

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి ఉద్యోగులకు 2013 వేతన సవరణ బకాయిల బాండ్ల డబ్బులు చెల్లించేందుకు ముఖ్యమంత్రి బహిరంగంగా ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో కొత్తబస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో 20081 కోట్ల చెక్కును విడుదల చేయడం జరిగింది. కానీ అందులో నుండి కేవలం 81 కోట్లు మాత్రమే విడుదల చేసి నాలుగు నెలలు దాటినప్పటికి నేటికి మిగతా 200 కోట్లు సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేయకపోవడం వారికి హోదకు అవమానం అని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈ.వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం 281 కోట్లకు గాను కేవలం 81 కోట్లు మాత్రమే ఆర్టీసికి ఇచ్చినందున యాజమాన్యం అట్టి డబ్బులను కేవలం డ్రైవర్లకే చెల్లించి సర్దుబాటు చేయటం వలన మెజార్టీ ఉద్యోగులకు 2013 బాండ్ల డబ్బులు చెల్లించకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తి అసహనాలతో ఉన్నారు. కావున ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే స్పందించి మిగిలిన ఉద్యోగులందరికీ తక్షణమే బాండ్ల డబ్బును చెల్లించాలని, లేనియెడల ఈ నెల 19న బుధవారం రోజులన హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ మహాత్మ గాంధీ విగ్రహం వద్ద మౌన సందర్శన ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపదుతామని తెలియజేశారు. ఆర్టీసీ కార్మిక వర్గమంతా అధిక సంఖ్యలో ఈ మౌన ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపాయిస్ యూనియన్ పిలుపునిస్తుందని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ఒక ప్రకటణలో తెలియజేశారు.

## వాహన మరమ్మత్తుల నిర్వహణ రిజిస్టర్ పరిశీలన

### నగర మేయర్ గుండు సుధారాణి

పోచమ్మ మైదాన్, జూన్ 13, ప్రభాతవార్త



బల్దియాకు సంబంధించిన వాహనాల మరమ్మత్తు పనుల్లో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. హన్మకొండలోని బాలసముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వాహన షెడ్డును గురువారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాలకు కొనసాగుతున్న మరమ్మతుల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతుల కోసం షెడ్డుకు వచ్చే వాహనాలను జాప్యం చేయకుండా ఎప్పటికపుడు మరమ్మతు చేసి పంపించాలని సూచించారు. వాహన షెడ్డులోకి వచ్చే వాహనాల మరమ్మతులు నమోదు రిజిస్టర్‌ను మేయర్ పరిశీలించి నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ మూలంగా 44 వాహనాల మరమ్మతుల్లో కొంత జాప్యం జరిగిందని, ప్రస్తుతం కొనసాగుతున్నాయని అధికారులు మేయర్‌కు వివరించారు. వాహనాలు లేని కారణంగా శానిటేషన్‌పై ప్రభావం ఉంటుందని, అందుచేత పనులు త్వరగా పూర్తి చేయాలని మేయర్ సూచించారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా వాహన షెడ్డులో ఏర్పాటు చేయనున్న సెకండ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పనులు ఇప్పటికే పూర్తి అయినప్పటికీ అంతర్గతంగా సిసిరోడ్ల నిర్మాణ పనులు ఎన్నికల కోడ్ వల్ల పెండింగ్‌లో ఉన్నందున వెంటనే పూర్తి చేయాలన్నారు. ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పని చేసే స్థితిలోకి తీసుకు రావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంజయ్ కుమార్, డిఇ సంతోష్ బాబు, ఏఈలు మేనక, సంతోష్, వర్క్సఇన్స్ పెక్టర్లు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం

# ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తా

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ప్రెస్ క్లబ్‌కు 20 కుర్చీలు ప్రధానం చేసిన ఎంపిటిసి**

*రేగొండ, జూన్ 13, ప్రభాతవార్త*

ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కు మడతపల్లి ఎంపిటిసి సూర స్వాతి సుధాకర్ 20 కుర్చీలు ప్రధానం



చేయగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా కుర్చీలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగంకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతనంగా ఎన్నికైనా ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే నిధులు కేటాయించి భూమి పూజ చేయిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షులు బండి కమాలాకర్, సంయుక్త కార్యదర్శి అంబాల రవీందర్, గౌరవ అధ్యక్షులు నామాల రమేష్, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, పుల్లూరు బాబురావు, పత్తి ప్రభాకర్, ఎంపిటిసి ఐదు శ్రీధర్ గౌడ్, నాయకులు మేకల బిక్షపతి, బ్రహ్మం, బండారి దేవేందర్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్ ని ఘనంగా సన్మానించిన కాటారం వాసులు

*కాటారం, జూన్ 13, ప్రభాతవార్త*

కాటారం మండల కేంద్రమైన గారేపల్లి గ్రామానికి చెందిన కొట్టే సతీష్ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి తన గ్రామంలో బిజినెస్ స్థాపించి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, అలాగే స్వయంకృషి స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్నాడు. స్వచ్ఛంద సంస్థ ద్వారా కరోనా టైంలో మరణించిన వారికి అంత్యక్రియలు నిర్వహించడం, గ్రామంలో పేదవారికి సహాయం చేయడం మరియు పేద పిల్లలు చదువుకోవడంతో సహాయం అందించడం, పదో తరగతి పిల్లలకు ఫైనల్ ఎగ్జామ్స్ సమయంలో పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఫలితాలు సాధించిన అమ్మాయిలకు నగదు పురస్కారం కూడా ఇవ్వడం జరిగింది.



స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వీరి యొక్క సేవలను గుర్తించి జాతీయ స్థాయిలోని బహుజన సాహిత్య అకాడమీ వారు 2024 సంవత్సరానికి జాతీయ సేవరత్న అవార్డును కొట్టే సతీష్ కు ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడంతో తనపై ఇంకా భాధ్యత పెరిగిందని, రాబోయే కాలంలో కాటారం మండలంలో మరిన్ని సేవలు చేయడానికి స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ముందు ఉంటదని కొట్టే సతీష్ తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత కొట్టే సతీష్ కు కాటారం వాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడారి విక్రమ్, సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, ఆత్మకూరి కుమార్, సీఆర్పీఎఫ్ జవాన్ మనోహర్, సుమన్, కృష్ణారెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం వారు సతీష్ కు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కడారి విక్రమ్ మాట్లాడుతూ.. సంస్థ ద్వారా కొట్టే సతీష్ భవిష్యత్తులో మంచి పనులు చేయాలని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు గెలుచుకోవాలని కొనియాడారు.

# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం

*రేగొండ, జూన్ 13, ప్రభాతవార్త*

నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ గోరుకొత్తపల్లి మండలాలకు చెందిన 49 మంది లబ్దిదారులకు షాదీ ముబార్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ ను ప్రజలే బొంద పెట్టారని అన్నారు. అప్పులు తీర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన చేపడుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. ఎలాంటి పైరవీలు మధ్యవర్తులు ప్రవేయం లేకుండా సంక్షేమ ఫలాలు అందరికి అందేలా చూస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ది చేసేందుకు సాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞన్ రావు, ఎంపీడివో వెంకటేశ్వర్లు, తాసిల్దార్లు సత్యానారాయణ స్వామి, వీరభద్రమ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్రావు, ఎంపీటీసీలు సూర స్వాతి సూధాకర్, ఐలి శ్రీధర్ గౌడ్, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, పత్తి ప్రభాకర్, మేకల బిక్షపతిద, మొట్ట కిరణ్ పటేల్, బొట్ల రవి స్మార్ట్, వీరబ్రహ్మం, వావిలాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి దోహద పడాలి...

**-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవాలి..**

**-కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్దన్ రావు**

**-దేవరాంపల్లి పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ**

*కాటారం, జూన్ 13, ప్రభాతవార్త*

కాటారం మండల దేవరాంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షతన



నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు మరియు నోటు పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహాయ ఉపాధ్యాయులు బృందం విజయబాబు, కిషన్ నాయక్, సంపత్ పరం సింగ్, రాజయ్య వెంకట నరసమ్మ, మరియు ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఎంపిటిసి బండం రాజమణి, మాజీ సర్పంచ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, గ్రామ యువజన సంఘం నాయకులు రమేష్ రెడ్డి, గ్రామ పెద్దలు మరియు వార్డ్ మెంబర్ మురారిలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధి కొరకు మరియు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తమ వంతు సహాయ సహకా రాలను అందిస్తామని వారి యొక్క సమ్మతిని వెలువరించారు. రమేష్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులందరికి టై, బెల్టు సహాయంగా వితరణ చేస్తామని వారు దాతృత్వంగా ముందుకొచ్చారు. మాజీ సర్పంచ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు విద్యార్థులందరికి భోజనం చేయుటకు ప్లేట్స్ వితరణ చేయుటకు ముందుకు వచ్చారు. వీరందరికి పాఠశాల బృందం ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు అందరూ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురం, జూన్ 13, ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన సొసైటీ మాజీ సీఈఓ పోశాల మొగిలి ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి వెంట ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, గండ్ర సత్యనారాయణ రెడ్డి, అప్పం కిషన్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, చైర్మన్ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్, కాలియా సాగర్, వెంపటి భువన సుందర్,మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్, పోశాల మహేష్ గౌడ్, వడ్లకొండ నారాయణ, మామిళ్ళ మల్లేష్, నేరేళ్ల రాజు, దగడు సమీర్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*కాటారం, జూన్ 13, ప్రభాతవార్త*

నేడు శుక్రవారం కాటారం మండల సర్వసభ్య సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ సమావేశా మందిరంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఉదయం 10:30 నిమిషాలకు నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు ప్రకటన ద్వారా పేర్కొన్నారు. కావున సంబంధిత ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త*

కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 80 మంది లబ్దిదారులకు 78 కళ్యాణలక్ష్మి, 2 షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ. 1,00,116 ల చొప్పున ఉంది. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజా భ్రుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద, చిట్యాల, టేకుమట్ల జడ్పిటిసిలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డి, ఎంపీడీవో జయశ్రీ, డిప్యూటీ తాసిల్దార్ మండల అధికారులతో పాటు మండల కో ఆప్షన్ మెంబర్ ఏండి రాజమహమ్మద్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# యు.పి.ఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-హన్మకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

జూన్ 16వ తేదిన ఆదివారం రోజున జరుగనున్న యుపిఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు హన్మకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన యుపిఎస్సీ పరీక్ష సమన్వయ సమావేశంలో డిఆర్వో మాట్లాడుతూ పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతుందని అభ్యర్థులను 9గంటల నుండి పరీక్ష హాల్లోకి అనుమతిస్తారని 9.30 గంటలకు ప్రారంభమై 11:30 గంటల వరకు జరుగుతుందని అలాగే మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందని అభ్యర్థులను 2 గంటల నుండి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షకు వచ్చిన



అభ్యర్థులు హాల్‌టికెట్‌లో ఉన్న పరీక్షా కేంద్రానికి వెళ్లాలని హాల్‌టికెట్‌లో ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. పరీక్ష హాలులోనికి మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్, క్యాలిక్యూలేటర్ లాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రం గేటు వద్ద 2 మహిళా కానిస్టేబుల్, 3 పురుష కానిస్టేబుల్ తనిఖీ కోసం నియమించబడి ఉంటారని, అలాగే మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ చేస్తారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించబడి ఉంటుందని ఆ కేంద్ర పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయబడి ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మెడికల్ ఎమర్జన్సీ సదుపాయాలు ఉంటాయని, పరీక్షా కేంద్రాలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కొరకు టిఎస్ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో ఈ నెల పరీక్ష కొరకు 11 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు 4730 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపిఎస్సీ అబ్జర్వర్ హరిహరరథ్, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, కాజీపేట డిప్యూటి మున్సిపల్ కమీషనర్ రవీందర్, ఆర్టీసి డీఎం ధరంసింగ్‌నాయక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## బీసీ మహాధర్నాను జయప్రదం చేయండి

**-ఆల్ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరచిన కులజనగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాల సాధన కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఈ నెల 15న బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగు బీసీ మహాధర్నాకు వేల సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆల్ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రం, బాలసముద్రం, సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన బహుజన సంఘాల రౌండ్ టేబుల్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పొందుపరిచిన అంశాలను అమలు చేయాలని, ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి బీసీ కులగణన బిల్లు ఆమోదించాలని, కుల గణనకు చట్టబద్ధత కల్పించాలని, కుల గణన విధివిధానాల కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని, కులగణనలో బీహార్ రాష్ట్రాన్ని మోడల్‌గా తీసుకోవాలని, ఇతర అంశాలైన స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాల అమలు ప్రణాళికలను ప్రకటించాలని డిమాండ్ చేస్తు జరుగనున్న బీసీ మహాధర్నాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్. ప్రొ. కూరపాటి వెంకటనారాయణ, రాష్ట్ర నాయకులు కొంతం కృష్ణ, ఎఐబిసి రాష్ట్ర కమిటీ నాయకులు, న్యాయవాదులు కూనూరు రంజిత్‌గౌడ్, రాచకొండ ప్రవీణ్‌కుమార్, ఎగ్గడి సుందర్‌రామ్, పూలె సామాజిక న్యాయవేదిక చైర్మన్ కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాల అక్రమాలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. గురువారం శివనగర్‌లోని అండర్ బ్రిడ్జి జీపుల దగ్గర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీట్ జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని మే 5న పరీక్షను నిర్వహించడం జరిగిందని, దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వరి అనుమానాలకు ప్రత్యక్ష సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒక్కటే కావడం వలన వారి అనుమానాలు బలాన్నిస్తుందని, కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివఅభిరామ్, రాజు, సంతోషన, రమేష్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈత చెట్టుపై పిడుగు!

**-చెంతనే నివాసాలు-తప్పిన ప్రమాదం**

పరకాల-ప్రభాతవార్త:



వ్యవసాయ సంఘం పరిధిలని వరకాల-రాజీపేట గ్రామాల మధ్య ఉన్న చెట్టుపై పిడుగు పడింది. గురువారం సాయంత్రం ఈదురు గాలులతో పాటు మెరుపులు, ఉరుములు ప్రారంభమైన చుక్క వాన కురవకపోయినా పిడుగుపాటుకు ఈత చెట్టు గురైంది. ఆ ప్రాంతంలో జనావాసాలు కూడా ఉన్నాయి. ఆ సమయంలో పిడుగు పడిన ప్రాంత సమీపంలో జనసంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పిందని జనం ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రైవేటు పాఠశాలల లీలలు!

**-దోపిడికి విద్యార్థులు- టీచర్లుబలి**

**-తల్లిదండ్రుల ఆశలకు గండి**

**-ప్రైవేటు టీచర్స్ ఫోరమ్ అధ్యక్షుడు చంద్రగిరి సునీల్‌కుమార్**

పరకాల, జూన్ 13, ప్రభాతవార్త



తమకంటే తమ సంతానం ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశతో ప్రైవేటు పాఠశాలల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆశపడుతున్నారని, దాంతో తల్లిదండ్రులకు అధిక ఫీజుల భారంతో వారి ఆర్థిక స్థితికి గండిపడుతోందని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన విద్యనందిస్తున్న ప్రైవేటు టీచర్లకు మాత్రం పెంచి వసూలు చేస్తున్న ఫీజుల తరహాలో వేతనాలు ఇవ్వకుండా వారి సేవలను బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. వేసవి కాలంలో వేతనం ఇవ్వక, ఏప్రిల్‌లో చివరి 7 రోజులు కూడా వేతనం చెల్లించకుండా, ఈపిఎఫ్, పిఎఫ్, కనీసం గుర్తింపు కార్డు ఇవ్వక అనుమతి లేని, యాజమాన్యాలు, ప్రైవేటు టీచర్ల శ్రమను దోపిడీ చేస్తూ, జీవోలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. రాజకీయ నాయకుల అండ, విద్యాశాఖ అధికారుల అండదండలతో ఇష్టారీతిన వ్యవహరిస్తూ విద్యార్థులను, వాళ్ల తల్లిదండ్రులను మోసం చేస్తుంటే, చాలా కలతగా ఉందన్నారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం టీచర్ల వేతనాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. లేని పక్షంలో తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరమ్ తరుపున విద్యాశాఖ అధికారుల కార్యాలయాల ముట్టడి, సంబంధిత పాఠశాలల ముందు ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## సోహెద్ మృతదేహానికి నివాళులు అర్పించిన వెంకటేశ్వర్లు

రాయపర్తి ప్రభాతవార్త:



రాయ పర్తి మండలం పరిధిలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సోహెల్ మంగళ వారం సాయంత్రం వరంగల్ నుండి వస్తుండగా గవిచర్ల క్రాస్ రోడ్ వద్ద యాక్సిడెంట్ జరిగింది. హుటాహుటిన ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. విషయం తెలుసుకున్న ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు పార్థివదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మచ్చ కుమారస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, మాజీ వార్డు మెంబర్ వశపాక రవికుమార్ పాల్గొని నివాళులర్పించారు.

## ప్లాస్టిక్ నిర్మూలించాలంటే...!

**-తయారీని నిషేధించాలి!**

**-అప్పుడే ప్లాస్టిక్ రహిత సమాజం**

పరకాల-ప్రభాతవార్త:

పూర్తి స్థాయిలో ప్లాస్టిక్‌ను నిర్మూలించాలంటే ముందుగా వాటి తయారీని నిషేధించాలి. ప్లాస్టిక్ ఉత్పత్తుల స్థానంలో కాగితపు లేదా నారాతోని తయారయ్యే ఉత్పత్తులను ప్రోత్సహించాలి. తయారీని నిలువరించకపోవడంతో యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ లాంటి వస్తు సేవలు ఉపయోగంలో ఉన్నాయి. పేపర్‌తో తయారవుతున్న టీ కప్పులు వాడకంలో కొనసాగుతున్నాయి. అలాగే కవర్లు, ఇతర వస్తువులు సైతం మార్కెట్‌లో ప్రవేశపెట్టినట్లయితే ప్లాస్టిక్ వినియోగం దానికదే మారిపోతుందని అనుభవజ్ఞులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో సౌలభ్యం ఉన్న ప్రాంతాలలో అరటి ఆకుల్లో, మోదుగు ఆకుల్లో టిఫిన్ లాంటి పదార్థాలు వడ్డిస్తున్నారు. అయితే అన్ని ప్రాంతాల వారికి అవి అందుబాటులో ఉండని పరిస్థితులు కూడా ఉన్నాయని చెబుతున్నారు. కాగా ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు చేపట్టిన ప్రభుత్వం ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం ప్రవేశపెట్టినప్పుడే ప్లాస్టిక్ రహిత సమాజం సులువుగా సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక పరకాల ప్రాంతంలో నాలుగైదు ప్లాస్టిక్ విక్రయ కేంద్రాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. వాటిని నిల్వచేయడానికి ప్రత్యేక గోదాములు నిర్వహిస్తున్నారు. ఏ షాపుకు వెళ్లి షాపింగ్ చేసినా ప్లాస్టిక్ కవర్లలోనే ప్యాక్ చేసి ఇస్తున్నారు. వినియోగదారులు కూడా సంచినో, బుట్టనో తీసుకుని షాపింగ్‌కు వెళ్లడం లేదు. కవర్లలోనే వేసుకొని తీసుకుని వెళ్తున్నారు. అది ఆరోగ్యదాయకం కాదని తెలిసినా అలవాటు పడిపోయారు.

# వివాదా స్పధంగా మల్లూరు గుడి వ్యవహారం

ముస్లీంలకు కోడెలను అమ్మారని ఆరోపన
అధికారులను నిలదీసిన స్థానికులు
వివాదాస్పధంగా ఆలయ ఇఓ వ్యవహారం
తక్కువ ధరకు కోడెలను అమ్మారని ఆరోపన
మళ్ళీ కోడెలను గుట్టకు తీసుకు వచ్చిన ఇఓ అధికారులు



***మంగపేట జూన్13, ప్రభాతవార్త***

మంగపేట మండలంలోని మల్లూరు గుట్ట పైన వ్యవహారం పలు ఆరోపణలకు దారి తీసింది. ఓభక్తుడు గుడికి మొక్కుగా సమర్పించిన రెండు కోడెలను ఇతర కులస్థులకు తక్కువ మొత్తానికి ఇఓ, సిబ్బంది అమ్మారని అది కూడా ఏకపక్షంగా అమ్మారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇఓ నిర్ణయం కాస్తా వివాదాస్పధం కావడంతో ఆరెండు కోడెలను మళ్ళీ మల్లూరు ఆలయానికి తిరిగి తీసుకు వచ్చారు.

గత నెల 19నుండి 28వరకు మల్లూరు గుట్టపై బ్రహ్మోత్సవాలు జరిగాయి ఆసమయంలో ఓభక్తుడు తాను మల్లూరు ఆలయానికి 2కోడెలను ఇస్తాను అని మొక్కుకుని ఆసమయంలో 2కోడెలను ఆలయ అధికారులకు అప్పగించి తన మొక్కును చెల్లించుకున్నాడు. ఆలయానికి వచ్చిన కోడెలను ఎవరైనా హిందువులు ఇంటి వద్ద సాదుకోవడానికి, వ్యవవసాయ పనులకు నిమిత్తం మాత్రమే వాటిని వేళం ద్వారా అమ్మాలి అయితే స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి కోడెలను రూపాయలు 5వేలకు అడిగితే తక్కువ రేటు అని అతనికి ఇవ్వలేదు తర్వాత 2సార్లు గ్రామంలో చాటింపు వేయించినా ఉపయోగం లేకపోయింది. మల్లూరు గ్రామానికి చెందిన ఓముస్లీం వ్యక్తి ఆలయ అధికారులను సంప్రదించి రెండు కోడెలను కేవలం రూపాయలు 78వందలకు మాత్రమే వాటిని అప్పగించారు. ఇది ఇఓ శనిగల మహేష్ ఆదేశాల మేరకే జరిగిందని ఆలయ సిబ్బంది తెలుపు తున్నారు. అయితే స్థానికంగా ఉన్న వ్యక్తులు కొ ంత మంది వెళ్ళి కొనుగోలు చేసిన వ్యక్తిని ఎంతకు కొనుగోలు చేశారు. వాటిని ఎందుకు, ఎటు తీసుకు వెళ్ళుతున్నారు అని అతన్ని నిలదీయడంతో త్వరలో మాది భక్రీద్ పండుగ ఉందని అందుకోసమే కొనుగోలు చేయడం జరిగిందని అతను చెప్పడంతో స్థానికులంతా కలిసి ఇఓను నిలదీయడంతో సమస్య కాస్తా వివాదాస్పధం కావడంతో వాటిని మళ్ళీ మల్లూరు గుట్టకు తీసుకు వచ్చారు.

ఈవిషయం తెలుసుకున్న స్థానికులు మల్లూరు గుట్టకు వెళ్ళి ఇటు వంటి వివాదాస్పధమైన నిర్ణయాలు ఏవిధంగా తీసుకున్నారు. హిందువులకు ఎందుకు మీరు విక్రయించ లేదు ఇతర కులస్తులకు ఎందుకు అమ్మారు అయినా వేలంలో మంచి రేటు పలికే వరకు వేచి చూడాలి అంతేగాని ఎవరికి పడితే వారికి ఆలయ నిబంధనలకు విరుద్దంగా ఎందుకు వ్యవహరిస్తు న్నారని స్థానికులు ప్రశి ్నస్తున్నారు. ఎవరైనా ఇఓ గారు ఎందుకు ఈవిధంగా వ్యవహరిస్తున్నారు అంటే ఆయన దురుసుగా సమాదానం చెప్తున్నారని బిజెపీ నాయకులు ఆరోపిస్తున్నారు. సిబ్బందికి నోటీసులు ఇవ్వడం హాస్యాస్పధంగా ఉందని ఆయనకు నోటీసులు ఏవిధంగా ఇస్తారు అని ఇఓ అనుమతులు లేకుండా కోడెలను అమ్ముతారా అని ప్రశ్నిస్తున్నారు. ఎట్టకేలకు అనేక ఆరోపణలు రావడంతో కోడెలు రెండింటిని మల్లూరు గుట్టకు తీసుకు వచ్చారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి



మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన టీచర్లు
మంత్రి సీతక్క చొరవ తీసుకొని న్యాయం చేయాలి
టిఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు
టిఎస్ యుటిఎఫ్ కార్యదర్శి గొప్ప సమ్మారావు

***ములుగు, జూన్ 13, ప్రభాతవార్త :***

గిరిజన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల విషయంపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) కు గిరిజన ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై గురువారం వినతి పత్రం అందజేశారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మాదిరిగానే ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖలో ఆశ్రమ పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలలో సుమారు 5 వేల మంది ఉపాధ్యాయులు గిరిజన ప్రాంతాల్లో పనిచేయుచన్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేయుచున్న వారి బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి ఆధీనంలో కొనసాగుతున్నందున గిరిజన సంక్షేమ శాఖలోని గెజిటెడ్ హెడ్మాష్టర్లకు సంబంధించిన అపాయింట్‌మెంట్ అథారిటికి సంబంధించిన ప్రభుత్వ ఉత్వర్వులు ముఖ్యమంత్రి ఆమోదంతో విడుదల కావాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించిన ఫైల్ నెంబర్ 90 పబ్లిక్ టి డబ్ల్యూ సర్వీసెస్ పబ్లిక్ 23 డేటెడ్ 14.5.2024 రోజున గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ నుండి సిఎం ఆమోదం కోసం సీఎం కార్యాలయంలోకి పంపనైనదని, ఆమెదం తెలిపిన వెంటనే బదిలీలు, పదోన్నతులు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా షెడ్యూల్ విడుదల కానుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ విషయంలో మంత్రి సీతక్క చొరవ చూపి ఫైల్ ముఖ్యమంత్రి ఆమోదం అయ్యేలా చూడాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఇరుప సారయ్య దొర, టిఎస్ యుటిఎఫ్ కార్యదర్శి గొప్ప సమ్మారావు, డిటిఎఫ్ నాయకులు చేరాలు, రాజారత్నం, టిఆర్‌టిఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్, పిఆర్‌టియు టిజి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరిక రామన్న నాయక్, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి బానోతు రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుకున్నవారిని కోర్టులో హాజరుపరచండి

వెంకటాపురం,వాజేడు ఏరియా కార్యదర్శి శాంత పేరిట లేఖ

***వెంకటాపురం(నూగూరు),జూన్13,ప్రభాతవార్త:***


భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
వాజేడు-వెంకటాపురం ఏరియా కమిటీ
పత్రికా ప్రకటన
తేది:13-06-2024

పట్టుకున్న వారిని పోలీసులు కోర్టులో హాజరుపర్చాలి అంటూ గురువారం నాడు వుంకటాపురం,వాజేడు ఏరియా కార్యదర్శి శాంత పేరిట లేఖ విడుదల మండలంలో కలకలం సృష్టించింది.ఆ లేఖలో మండల పరిధిలోని తలపాల గ్రామంలో ఈనెల 12వ తేదిన పది గంటలకు గ్రేహౌండ్స్ పోలీసులు నిరాయుధులు అయిన సభ్యులు అయిన ముగ్గురు రీతా,మోతీ,ఇడ్మాల్‌తోపాటు ముగ్గురు సామాన్యులు అయిన ప్రజలను మార్గం మద్యలో పట్టుకోని వారిని ఎన్‌కౌంటర్ చేసే ప్రయాత్నం పోలీసులు చేస్తున్నారు అని ఎలాంటి సంబంధంలేని అమాయకులను అమర్చిన బాంబుల గురించి చెప్పాలంటూ చిత్రహింసలకి గురి చేస్తున్నారు అని వారిని 24గంటల్లో కోర్టులో హాజరుపర్చాలంటూ ఈఘటనను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, వ్యతిరేఖించాలి అంటూ ఆలేఖలో పేర్కొన్నారు. మవోయిస్టులు విడుదల చేసిన ఈలేఖతో మండలవ్యాప్తంగా విషయం చర్చకు దారితీసింది.ఇంతకాలం స్దబ్దుగా ఉన్నా ఏజేన్సీలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని గిరిజన గ్రామాల్లో భయనకవాతవారణం ఏర్పడింది.




# మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన
ఎస్టీయు ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్



**ములుగు, జూన్ 13, ప్రభాతవార్త :** మెడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్టీయు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ అన్నారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు బదిలీలకు సంబందించి కోర్టు కేస్‌లను ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆయన మంత్రి సీతక్కను కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాలను 010 పద్దు కింద ఇప్పించాలని బదిలీలతో పాటు పదోన్నతులు కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట అదనపు టిజిటి పోస్టు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు రుద్రమ దేవి, కృష్ణ, రమేష్, మంజుల, అపర్ణ, అనీఫ్, సుధారాణి, శ్రీనివాసాచారి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి



**వెంకటాపురం(నూగూరు),జూన్13,ప్రభాతవార్త:** తూనికాకు బోనస్‌కి చెందిన కార్మికులకి వెంటనే చెల్లించాలని కోరుతూ సిపిఎం పార్టీ అద్వర్యంలో వాజేడు,వెంకటాపురం మండాలాలకు సంబందిచిన కార్మికులతో గురువారం నాడు కార్యక్రమం నిర్వహించారు.ముందుగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన వారు అనంతరం అటవీశాఖ డివిజినల్ కార్యలయంకి చేరుకోని కార్యలయం ఏదుట దర్నా కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా సిపిఎం జిలాన్ల కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ 2016 సంవత్స రం నుండి తూనికాకు కార్మికులకి చెల్లించాల్సి న సోమ్ము చెల్లింపుల్లో స్దానిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని దీనితో లబ్దిదారులకి సోమ్ము చెల్లింపులు కాక ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు అని ఇప్పటికే చెలింలపుల జాప్యంపై సిపిఎం గిరిజన శాఖ ద్వారా అధికారులకి సమాచారం అందించిన చెల్లింపులు చేస్తాం అని హామీ ఇచ్చిన ఇంతవరకు లబ్దిదారులకి చేరలేదని అటవీశాఖలో కిందిస్దాయి ఉద్యోగులు నిర్లక్ష్యంతో బోనస్ సోమ్ములు ఇంకా లబ్దిదారులకి జమకాలేదు అని నెలలు గడుస్తున్న చెల్లింపుల్లో జాప్యం పట్ల అగ్రహం వ్యక్తం చేశారు ఇదే విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకి ఫోన్లో విషయాన్ని వివరించారు దీనిపై స్పందించిన ఉన్నాదాధికారులు రేపటి నుండి గ్రామానికి ఒక్కరు డివిజన్ కార్యలయానికి రావాలని వారి సమక్షంలో బోనస్ సోమ్ములు చెల్లింపులపై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోప్పుల రఘుపతి,గ్యానం వాసు,వంకా రాములు,కుమ్మరి శ్రీను,నాయకులు దామోదర్,కట్ల నర్సి ంహాచారి,గ్రామస్తులు పాల్గోన్నారు.

# రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా గుర్తించాలి

– 34 సార్లు రక్తదానం చేసిన గొల్లపల్లి నరేష్

– నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి అనారోగ్యంతో ఉన్నవారికి అత్యవసరంగా రక్తం అవసరమైతే చాలామంది రక్తదానం చేయడానికి వెనకముందు ఆలోచిస్తు ఉంటారు. రక్తం ఇస్తే తాము అనారోగ్యానికి గురి అవుతామని వారిలో ఒక రకమైన ప్రభ ఉంటుంది. కాని రక్తం ఇవ్వడం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని మానవ శరీరంలో మళ్లీ రక్తం ఉత్పన్నమౌతుందని చాలామందికి తెలియదు. తెలియక ఆపదలో ఉన్న ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడానికి కొందరు ముందుకు రారు. కాని చొప్పదండి మండల పరిదిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన ఒక యువకుడు ఇప్పటివరకు 34 సార్లు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకుని సమాజానికి ఆదర్శ యువకుడుగా నిలిచాడు. ఆయన 34 సార్లు రక్తదానం చేయడంతోపాటు బ్లెడ్ డోనేషన్ మోటివెటర్‌గా ఒక సామాజిక కార్యకర్తగా సమాజంలోని వారిని ప్రేరేపిస్తూ వందలమందితో రక్తదానం చేయించారు. ఆయన గత పది సంవత్సరాలుగా రక్తదానం



చేస్తున్నాడు. తన బి నేగిటివ్ రక్తాన్ని డెలివరి, క్యాన్సర్, గుండె ఆపరేషన్, యాక్సిడెంట్‌ల అత్యవసర సమయాల్లో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం చేయడం వలన రక్తం కూడా శుద్ధి అవుతుందని తెలిపారు ఈసందర్భంగా సామాజిక కార్యకర్త మోటివేటర్ గొల్లపల్లి నరేష్ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభాత వార్తతో మాట్లాడుతూ రక్తదానం చేసే వారి వయస్సు 18 నుండి 65 సంవత్సరాల మధ్య ఉండాలని అన్నారు. 12% నుండి 18 హెచ్‌పి ఉన్న ఆరోగ్యమైన రక్తదాతాలను మాత్రమే రక్తాన్ని సేకరిస్తారని అన్నారు. రక్తదానం చేయడానికి మూడు నెలల విరామం ఉండాలని అన్నారు. రక్తదానం చేయడం వలన ఒక ప్రాణం నిలుస్తుందని తెలిపారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

వేడుకలలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరి గాంధీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వార్షికోత్సవం పురస్కరించుకుని పురోహితులు కంజర్ల శ్రీనివాస్‌చారి, సప్తగిరిచారి, కొండపాక శ్రీనివాస చారిలు ఆలయంలో గణపతి పూజ, పుణ్యవచనం, రక్షబంధనం, అఖండ దీపారాధన, అంకుర్పారణ, మండపరాధన, అగ్ని ప్రతిష్ఠ, ఆవాహిక దేవత హోమం, పూర్ణహుతి, తదితర పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి వార్షికోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు, కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి వార్షికోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవం పురస్కరించుకొని అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. సాయికృష్ణగౌడ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు



పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని నాగంపేట గ్రామంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ స్వామివారికి దర్శించుకుని వారి చేతుల మీదుగా భక్తులకు ప్రసాదం అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మెరుగు నాగభూషణంతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం బోయినిపల్లి, రామన్నపేట, స్థంభంపల్లి, కోరెం, నీలోజిపల్లి, కొత్తపేట గ్రామాలలో రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీదేవి, రవళి, సాహితిలు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం పత్తి పంటను సాగు చేసే రైతులు ఇప్పుడు నమోదైనా వర్షాపాతానికి తొందరపడి విత్తనాలు పెట్టకుండా కనీసం 60ఎంఎం ల వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. తొలకరి వర్షాలకు భూమిలోని ఉష్ణోగ్రత పూర్తిగా తగ్గదని, అందువల్ల పెట్టిన విత్తనాలు సరిగ్గా మొలకెత్తవు కావున రైతులు ఒక మోస్తారు వర్షపాతం కురిసిన తర్వాత



మాత్రమే పత్తి విత్తనాలు పెట్టాలని, పత్తిలో అంతర పంటగా కందులు వంటివి సాగు చేయడం వల్ల మంచి లాభాలుంటాయని, పత్తి పంటను బోజెల పద్ధతిలో నాటుకోవడం వల్ల మురుగు నీటిని సులభంగా బయటికి వెళ్ళగొట్టవచ్చని అన్నారు.

## ఈదురుగాలుల భీభత్సం..... కొట్టుకుపోయిన రేకుల షెడ్డు

కమలాపూర్, ప్రభాత వార్త:

ప్రకృతి భీభత్సానికి హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో వాడికారి రాజేశ్వర్ రావు, వాడికారి బాలకిషన్ లకు చెందిన రెండు ఇండ్లపై రేకులు భారీ ఈదురు గాలులకు కొట్టుకుపోయాయి. ఈదురు గాలులతో కూడిన వర్షానికి గోడలు తడిసి కూలిపోయాయి. ఇంట్లో ఉన్నవారికి ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. గాలి దుమారంతో కురిసిన వాన వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గాలి దుమారంతో కురిసిన వర్షానికి రేకుల షెడ్డు కొట్టుకుపోవడంతో నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు.





## జగ్గని ఒర్రె ప్రక్షాళన చేయాలని ఎమ్మెల్యేను కోరిన ఎంపిపి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో ప్రధాన సమస్య అయిన జగ్గని ఒర్రె వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, దీనిని అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరు చేసి ఎన్నో ఏళ్ళుగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మల్యాల ఎంపిపి ఆగంతం రవళి వినతి పత్రం అందించారు. అంతేకాకుండా తాటిపల్లి శివారులోని ప్రభుత్వ స్థలాల్లో గత 20 ఏళ్ళ క్రితం మంజూరు చేసిన ఇళ్ళ స్థలాలు పూర్తిస్థాయిలో అందించలేదని, నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు అందించి అట్టి స్థలాల్లో మౌళిక సదుపాయాలు కల్పించి నిరుపేదలకు న్యాయం చేయాలని కూడా ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసినట్లు ఎంపిపి రవళి తెలిపారు.



# రైతులు మేలైన విత్తనాలతో సాగు చేసుకోవాలి

– జిల్లా వ్యవసాయ సంచాలకులు జె. రామరావు


**చొప్పదండి ప్రభాతవార్త:** రైతులు మేళైన విత్తనాలతో సాగు చేసుకుంటే



పంట దిగుబడి అధికంగా రావడంతో పాటు రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తారని జిల్లా వ్యవసాయ సంచాలకులు జె. రామరావు ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో రైతు వేదికలో వానకాలంలో సాగు సన్నద్ధం రైతులు ఏ విధంగా చేయాలనే ఆంశంపై వారు రైతులకు అవగాహాన కల్పించారు. ఎరువులను మోతాదులో వాడుకోవాలని సేంద్రియ ఎరువులు కూడా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, మండల వ్యవసాయ అధికారి వి.వంశీకృష్ణ, విస్తరణ అధికారి తాళ్లపల్లి సాయిప్రసన్న, పలువురు రైతులు పాల్గోన్నారు.

## కేంద్రమంత్రి బండిని కలిసిన చేపూరి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన బిజేపి పార్టీ జిల్లా కార్యదర్శి సీనియర్ నాయ కులు చేపూరి సత్యనారాయణ గౌడ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసారు. ఈ మేరకు డిల్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన నివాసంలో బండి సంజయ్‌ని కలిసి శాలువాతో సన్మానించారు. కరీంనగర్ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశబావాన్ని వ్యక్తం చేశారు.

## చేదబావిలో పడిన వృద్ధురాలిని రక్షించిన అగ్నిమాపక సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్యోతినగర్‌కు చెందిన ఒక వృద్ధురాలు ప్రమాదవశాత్తు చేదబావిలో పడిపోగా చొప్పదండి అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఆ వృద్ధురాలిని రక్షించారు. ఈ మేరకు పెంబాల బాగ్యమ్మ తమ ఇంటి సమీపంలోని చేదబావిలో ప్రమాదవశాత్తు జారీ పడిపోయింది. ఈ విషయం అగ్నిమాపక సిబ్బందికి తెల్పడంతో సిబ్బంది జి. రవీందర్, కె. శ్రావణ్‌కుమార్, కొదురుపాక సతీష్, వి. గంగేష్‌లు వృద్ధురాలిని బావిలోపటి నుండి తాళ్ల సహాయంతో పైకి తీసి రక్షించారు. వారిని పలువురు అభినందించారు.



# ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలి

## కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా



భూపాలపల్లి, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే అమలు చేయాలని సీఐటియు అనుబంద ఆశా వర్కర్స్ యూని యన్ ప్రధాన కార్యదర్శి మెట్టు కొండలక్ష్మి, క్యాతం విజయ డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ భవేశ్‌మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో గత 30 సంవత్సరాలుగా, మైదాన ప్రాంతంలో 10 సంవత్సరాల నుండి పని చేస్తున్నారని, ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రేనింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రిజిస్టర్ రాయటం, సర్వేలు చేయటం, అన్‌లైన్‌లో పనిచేయటం వంటి పనులు చేయటం జరిగిందన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులకు మందులను ప్రజలను అందించటం జరుగుతుందని, అదే విధంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య సుత్రాలను వివరించటంతో పాటు కరోనా కాలంలో ఆశా వర్కర్లు ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, పీఎఫ్, ఈపీఎఫ్, ఐఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ఆశా వర్కర్లకు నష్టం కల్గించే పరీక్షలను రద్దు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు వెలిశెట్టి రాజయ్య, రవికుమార్, శేఖర్, తిరుమల, శైలజ, రాజేశ్వరి, శారదకుమారి, రమ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్ ప్రభావిత గ్రామాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఓపెన్ కాస్టు ఉపరితల పరిధిలోని భూములు మరియు ఇండ్లు కోల్పోతున్న గడ్డిగానిపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం సందర్శించారు. గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటి కొలతలను పరిశీలించి అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ నిర్దేశిత కొలతల ప్రకారం గడ్డిగాని పల్లి గ్రామస్తులకు నష్టపరిహారం అందించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద గ్రామానికి తరలించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని గ్రామస్తులు కలెక్టర్ తెలిపారు. అనంతరం అక్కడి నుండి భూపాలపల్లి మండల రూరల్ గ్రామమైన గుర్రంపేట గ్రామస్తులు ఓపెన్ కాస్ట్ తో ఇబ్బందులకు గురవుతన్నామని జిల్లా కలెక్టర్కు అందించిన ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకున్న కలెక్టర్, సింగరేణి అధికారులతో కలిసి గుర్రంపేట ఎస్సీ కాలనీ లో ప్రతి ఇల్లు తిరుగుతూ తిరుగుతూ ఓపెన్ కాస్ట్ వల్ల పగుళ్లు తేలుతున్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు సింగరేణి ఓపెన్ కాస్ట్ బాంబు పేలుళ్ల సమయంలో సంబంధిత సింగరేణి అధికారులు మరియు ఆర్డీవో, ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయితీ కార్యదర్శితో పాటు ప్రజలు పాల్గొని మూడు రోజులు పరిశీలించి ఎంత మేరకు ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుందని ఏ మేరు నష్టం వాటిల్లుతుందో అంచనావేసి పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు బ్లాస్టింగ్ ల వల్ల ఇల్లు పగిలిపోతున్నాయి పశువులు చనిపోతున్నాయని, పెద్దపెద్ద బండ రౌతులు ఇండ్లపై పడుతున్నాయని ప్రజలు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ల వల్ల ఇల్లు పగుళ్లు వస్తున్నాయని దానికి సమాధానం చెప్పాలని సింగరేణి అధికారులను ప్రశ్నించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంజనవేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టం వాటిల్లిన ప్రతి ఇంటికి అలాగే పంటలకు నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, సింగరేణి జిఎం హుస్సేన్, భూపాలపల్లి ఎమ్మార్వో శ్రీనివాసులు, ఆర్ఐ ప్రదీప్, ఓపెన్ కాస్ట్ ప్రభావిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన

మొదటి పేజి తరువాయి :

పడుతుందని విద్యార్థులు వారి తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చాడానికి కృషి చేయాలని అన్నారు. పాఠశాలలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్య ద్వారానే విజ్ఞానం పెరుగుతుందని, అది తరగని గని లాంటిదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలకు చేర్పించాలని అందుకోసం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి చేపట్టిన బడిబాట ఈ నెల 6 నుండి 19 వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో చదివే 19,645 మంది పిల్లలకు ఒక జత ఉచిత ఏకరూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని వాటి కోసం ప్రభుత్వం ఒక జతకు





రూ. 75 లు చెల్లించడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలో ఈ విద్యా సంవత్సరం లో 1,71,150 ఉచిత పాఠ్య పుస్తకాలకు గాను 1,42,510 పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 95,913 ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీల ద్వారా మౌలిక వసతులు కల్పించడం కోసం జిల్లా లోని ప్రభుత్వ, లోకల్ బాడీ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, గురుకులాలలో 367 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను నూతనంగా నియమించి మౌళిక వసతుల కల్పన కోసం సుమారు రూ. 6.91 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిదందని వివరించారు. అదే విధంగా ఐటిడిఏ పరిధిలోని 99 ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఇట్టి పనులను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే నేటి వరకు 256 పాఠశాలల్లో ఎంపిక చేసిన అన్ని రకాల పనులు పూర్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలకు 6268 డ్యుయల్ డెస్క్ లు, 449 గ్రీన్ చాక్ బోర్డులు అందించడం జరిగిందపి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, డీఈఓ జి. పాణిని, డీఎస్పీ ఎన్. రవీందర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఎంఈఓ శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

## -కళ్యాణలక్ష్మి షాధీముబారక్ చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 17 మంది కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ. 1,00,116 విలువ కలిగిన చెక్కులను గురువారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్ రావు, ఎంపీడివో భాస్కర్, ఎంపీపీ విడిదినేని అశోక్, గండ్ర సత్యనారాయణ రెడ్డి, అప్పం కిషన్, పిఏసిఎస్ చైర్మన్ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్, పోశాల మహేష్‌గౌడ్, వడ్లకొండ నారాయణ, మామిళ్ళ మల్లేష్, నేరేళ్ల రాజు, దగడు సమీర్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇంచర్లలో పీఏసీఎస్ గోదాంనుప్రారంభించిన మంత్రి డా. సీతక్క

ములుగు, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం ఎరువుల గోదాం, కార్యాలయంను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్క గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సిహెచ్. మహేందర్ జీ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిసిఓ సర్దార్ సింగ్, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, డైరెక్టర్లు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ను మాడల్ బస్టాండ్ గా పునర్మించుటకు స్థలాన్ని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క బస్టాండ్ పరిసరాల్లో ప్రభుత్వ భూమిని సర్వే నిర్వహించి వాటి వివరాలను త్వరితగతిన అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# కెనడా వ్యవసాయ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ప్రభాతవార్త

కెనడా వ్యవసాయ పంటలను ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. గురువారం విదేశీ పర్యటనలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కెనడాలోని వివిధ రకాలైన వ్యవసాయ పంటలను మరియు వారు తీసుకుంటున్న అధునాతన వ్యవసాయ పద్దతుల గురించి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అడిగి తెలుసుకున్నారు.



# ప్రజల రుణం తీర్చుకుంటా



### -ఎంపీ డాక్టర్ కడియం కావ్య

*పరకాల, జూన్ 13, ప్రభాతవార్త*

తనను గెలిపించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.గురువారం పట్టణ శివారులోని లలితా కన్వెన్షన్ హాల్‌లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ విజయోత్సవ అభినందన సభ కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించా రన్నారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేయడంతో కాంగ్రెస్‌కు ప్రజా దరణ పెరిగిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎంపీగా గెలిచానని, సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు.దేశంలోని ప్రజలను ప్రధాని మోదీ చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు.రాహుల్‌గాంధీ సందేశం ప్రజల్లోకి తీసుకెళ్లామ న్నారు.మనది సెక్యూలర్ దేశమన్నారు.గంగాజమునా తెహ జీబ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. దళి తులు, బీసీలు, మైనార్టీలు, ఎస్టీలు, అన్ని వర్గాలు కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించా రన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆశలను నెరవే రుస్తానని చెప్పారు. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని,ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తామని చెప్పారు.మంత్రులు, ఎమ్మెల్యేలు, తాను వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు.పరకాల నియోజ కవర్గ అభివృద్ధి కోసం తన వంతు ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎంపీ ఎన్నికలతో అయిపోలేదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందన్నారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలా ఊపు కొనసాగించారో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే ఊపుని కొనసాగించాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల్లో ఆరు గ్యారంటీలను పూర్తి చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని తెలిపారు.కార్యకర్తలను కంటికి రెప్పాలా చూసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, జూన్ 13 (ప్రభాతవార్త) :*



వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులపై యాక్షన్‌ప్లాన్ రూపొందించుకోవాలని ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టి అవగాహన పరచాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలియచేశారు. గురువారం అదనపు కలెక్టర్ జడ్పీ సీఈవో అనిల్‌కుమార్‌లతో కలిసి గ్రామపంచాయతీ స్థాయిలో కార్యదర్శులకు ప్రత్యేక అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు యాక్షన్‌ప్లాన్ రూపొందించుకోవాలని ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు అంచెలంచెలుగా చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ప్రధానంగా వర్షాకాలంలో తాగునీటి ద్వారా సంక్రమించే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, పారిశుధ్య లోపం వలన కలుషిత నీరుతో వచ్చే అతిసారా, కలరా, టైఫాయిడ్, మెదడువాపు, స్వైన్‌ఫ్లూ మొదలగు వ్యాధులు కూడా ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని తాగునీటి సరఫరాచేసే పైపులు లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిచే రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయిస్తూ డంపింగ్ యార్డుకు తరలిస్తు మురికి కాలువల యందు గుంతలలో క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. అంతేగాకుండా వర్షాకాలంలో తాగునీటిని వేడిచేసి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలందరికి తెలిసేలా దండోరా వేయించాలన్నారు. పబ్లిక్ నల్లాల వద్ద చేతిపంపుల వద్ద అపరిశుభ్రతకు తావివ్వ కుండా బట్టలు ఉతకరాదని, పశువులను కడగరాదన్నారు. నివాస ప్రాంతాలలో ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరి బోండాలు వంటివి లేకుండా చూసు కోవాలని, ప్రతీ వారంలో ఒకరోజు డ్రైడేగా పాటిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూసుకో వాలన్నారు. అధి కారులు లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని గుంతలు పూడ్చా లని, మురికి కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని, బ్లీచింగ్ ఫినాయిల్ వంటివి చల్లిం చాలని తెలియచేశారు. అలాగే ప్రతీ రోజు గ్రామా లలో ఫాగింగ్ చేపట్టా లన్నారు. పరిసరాల పారిశుధ్యంపై ఉద్యమ రూపంలో విస్తృత ప్రచారం చేపట్టాలని ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని, గ్రామస్థాయి వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికి సమాచారాన్ని అందించా లన్నారు. ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, నిల్వచేసిన ఆహార పదార్థాలను వినియోగించరాదని ప్రజలకు తెలియచెప్పాలన్నారు. ఉరుములు మెరుపుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటికి దూరంగా ఉండటం, ఎత్తైన భవనాలకు, చెట్లకు దూరంగా ఉండాలని తెలియ చేశారు. సాధ్యమైనంత వరకు విద్యుత్ పరికరాలలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయాలన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధం

### -వరంగల్ ఎంపీ కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వరంగల్ ఎంపి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్-2024 ప్రారంభం సందర్భంగా నిర్వహించిన 3 కేరన్ కార్యక్రమం విజయవంతమైంది. ఉదయం 7గంటలకు క్లబ్ ఆవరణం నుండి ఆర్ట్స్ కాలేజి వరకు నిర్వహించిన 3కే రన్‌ను వరంగల్ ఎంపి డా.కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, ట్రెజరర్ అమర్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. క్లబ్ నుండి ప్రారంభమైన 3కే రన్ ఆర్ట్స్ కాలేజ్‌కు చేరుకుంది. అనంతరం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్లో క్రికెట్ పోటీలకు అతిథులుగా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ నిత్యం కాలంతో పోటిపడుతూ పనిచేసే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆటవిడుపని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను తన దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రక టించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టులను తమ ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందని అన్నారు. క్రీడలకు తన ప్రోత్సాహం ఎల్లవేళల ఉంటుందని చెప్పారు. ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ తాను మేయర్‌గా ఉన్నప్పుడు జర్నలిస్టులకు శాయ శక్తులా పనిచేశానని, జర్నలిస్టులు తమ ఆరోగ్యాల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ క్రీడల నిర్వాహణకు క్లబ్ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసిందని క్రీడా పటాలను జర్నలిస్టులు వినియోగించుకోవాలని కోరారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజుల చొరవ తీసుకొని ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు ఇంటి జాగాలను ఇప్పించాలని కోరారు. వారు అందుకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్య దర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి అమ్, టియూడబ్ల్యూజే, ఐజేయూ హన్మ కొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రిజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధా కర్, టీయూడబ్ల్యూజే(హెచ్) 143 వరంగల్ జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ కక్కెర్ల అనిల్‌కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గొకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్, అల్లం రమేష్, వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పాడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, దొమ్మటి శ్రీకాంత్, జనగాని అంజనేయులు, ఎండి నయూంపాషా, కమటం వేణుగోపాల్, గుండెబోయిన దిలీప్, కందుకూరి సంజీవ్, నన్నపునేని భరత్, మంచాల రాజు, బాలవారి విజయ్, పలువురు సీనియర్ జర్నలిస్టులు హాజరయ్యారు.






# నామినేటెడ్ పదవుల కోసం ఆశావహుల్లో ఉత్కంఠ

### -సీనియర్‌లకు దక్కేనా?

### -పరకాలలో మూడు ముక్కలాట

*పరకాల-ప్రభాతవార్త:*



నామినేటెడ్ పదవుల కోసం పరకాల ప్రాంత నాయ కులు ఉత్కంఠతో నిరీక్షి స్తున్నారు. ఆశా వహులైన సీనియర్ నాయ కులు ఇన్నేండ్లుగా పార్టీ కోసం పనిచేసిన తమకు ప్రాధాన్యత దక్కక పోతుందా అని వారు భావిస్తున్నారు.అయితే పరకాల సెగ్మెంట్ పరిధిలోని అధికార పార్టీలో మూడు వర్గాలు కొనసాగుతున్నాయనే విషయం అందరికీ తెలిసిందే.అయితే పదవుల కేటాయింపు విషయంలో అధిష్టానం ఎలాంటి నిర్ణయాలు తీసు కుంటుం దోననే మీ మాంస ఆ పార్టీ సీనియర్ నాయకుల్లో నెలకొంది. ప్రధానంగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ఆశించే వారు చాలామంది సీనియర్‌లు ఉన్నారు.లోపాయి కారిగా లోలోన అధినాయకుల ఆశీస్సుల కోసం యత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. అలాగే స్థానిక శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవిని ఆశిస్తున్న వారు కూడా అత్యధికంగానే ఉన్నారు.ఇప్పటికి మార్కెట్ చైర్మన్, డైరెక్టర్ పదవులు, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ పదవి కూడా అదే విధంగా ప్రకటించబడేది.దీనికితోడు పరకాల శివారులోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పదవికి కూడా తీవ్ర పోటీ ఉన్నట్లు సమా చారం. అలాగే పరకాల మండలానికి చెందిన ఒక సీనియర్ నాయకుడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు పార్టీ వర్గీయులు చర్చించు కుంటున్నారు.పార్టీ ఆ నాయకుడు పనిచేసిన తీరును పరిగణలోకి తీసుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఇవ్వాలని ఇక్కడ నాయ కులు అభిలాషిస్తున్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పరకాలకు చెందిన వ్యక్తికి చైర్మన్ పదవి ఇచ్చిందని ఉద్ఘాటిస్తున్నారు.ఏమైనప్పటికీ ఆశావహులు ఎందరో ఈ పదవుల పందెంలో వారి ఆశలు నెరవేరుతాయో లేదో?

# అక్రమ మట్టి తవ్వకాల ప్రదేశాలను సందర్శించిన అధికారులు

*పర్వతగిరి, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలం ఏనుగల్లు పెద్ద చెరువు, సాకరిబోర్ల(గుట్ట) వద్ద అక్రమ మొరం దందాపై ఇరిగేషన్ ఆఫీసర్లు ఎట్టకేలకు గురువారం సంఘటన ప్రదేశాలను సందర్శించారు. ప్రస్తుతం మొరం తవ్వకాలను నిలిపివేసినట్లు ఐబి డీఈ రాజు తెలిపారు. తమ సిబ్బందిని అక్కడికి పంపినట్లు పర్మిషన్ తీసుకున్న తర్వాతే వర్క్ చేసుకోంని చెప్పినట్లు వివరించారు. గత 15 రోజుల నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఓ కాంట్రాక్టర్ కట్ట వెడల్పు కోసం మొరం వాడుకోవడం, మట్టి వ్యాపారులు రాత్రిపూట మట్టిని అమ్ముకోడంపై వివరణ కోరగా... జరిగిందాని గురించి వదిపెట్టండి... ప్రస్తుతం పీఆర్ నుంచి పర్మిషన్ తీసుకుంటారు అప్పుడే మట్టి తరలించుకోమని చెప్పామని తెలిపారు. కాగా ఇదంతా ఇరిగేషన్ ఆఫీసర్లకు తెలిసే నడుస్తుందని, అయినా సంబంధిత కాంట్రాక్టర్, మట్టి వ్యాపారులపై ఇరిగేషన్ ఆఫీస్లు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ ఆఫీసర్లు లంచాలు తీసుకొని డిపార్ట్మెంట్‌కు వచ్చే రెవిన్యూను నష్టపరుస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఆఫీసర్లు స్పందించి సంబంధిత కింది స్థాయి ఇరిగేషన్ ఆఫీసర్లు, కాంట్రాక్టర్, అక్రమ మట్టి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.



# అంతా మా ఇష్టం..!!

**- రింగైన నవాబుపేట సంత టెండర్..!**

**- టెండరు దారులకు బెదిరింపులు..!?**

**- టెండరు రద్దుచేయాలని ఈవోకు ఫిర్యాదు**



*లింగాలఘణపురం, జూన్ 13 (ప్రభాతవార్త) :*
జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలోని నవాబుపేట శ్రీ కోదండరామస్వామి టెంపుల్ ఆవరణలో జరిగే వారాంతపు సంత టెండరు దారుల బెదిరింపులతో రింగ్ కాగా సదరు టెండర్‌ను రద్దుచేయాలని దేవస్థానం మాజీ డైరెక్టర్ మేకపోతుల నరసింహులు ఆలయ ఈవోకు ఫిర్యాదు చేసిన సంఘటన గురువారం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... తెలంగాణలోని అతిపెద్ద సంత అయిన నవాబుపేట సంతలో పశువులు తీసుకెళ్లడానికి గాను లారీలగడ్డను వేలంపాట కోసం ప్రతీ సంవత్సరం టెండర్ నిర్వహించే వారు. ఇంతకుముందు సంవత్సరం రూ.16లక్షలకు పైగా వేలం పాటలో పోగా గత సంవత్సరం కూడా రింగై రూ.9,25లక్షలకు దక్కించుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈసంవత్సరం కూడా గురువారం కూడా ఆలయ అధికారులు నిర్వహించిన టెండర్‌ను నవాబుపేటకు చెందిన గోసుల శ్రీనివాస్ గత సంవత్సరం టెండరుదారులతో కలిసి ఈసారికూడా రూ.9,35లక్షలకు వేలం పాటను దక్కించుకున్నారు. కాగా, ఈవిషయమై నవాబుపేటకు చెందిన కోదండరామస్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ మేకపోతుల నరసింహులు మాట్లాడుతూ నవాబుపేట దేవస్థానం అధికారుల సమక్షంలో నిర్వహించిన టెండర్ షెడ్యూల్ టెండర్ ఫామ్స్‌ను, డీడీలు96 తీసుకొని వీరందరూ కుమ్మక్కై రింగ్ చేసి ఐదు డీడీలు మాత్రమే దేవాదాయ శాఖ టెండర్లలో వేశారని, మిగతా 91డీడీలకు ప్రతీ డీడీకి రూ.6వేల చొప్పున ఇచ్చి వారిని బెదిరింపులకు గురిచేసి టెండర్‌లో పాల్గొనకుండా అడ్డుకుని టెండరు దారులు రింగై వేలంపాటను దక్కించుకున్నారని ఆరోపించారు. ఈవిషయమై టెండర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్నకు లిఖితపూర్వకంగా మేకపోతుల నరసింహులు ఫిర్యాదు చేశారు. అలాగే ఈ టెండర్ విషయమై కఠినచర్యలు తీసుకోవాలని, టెండర్‌ను రద్దు చేయాలని ఈవోను కోరగా ఈవిషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని తెలియచేశారని ఫిర్యాదుదారుడు తెలిపారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, ఇన్‌స్పెక్టర్ సుమతి, సీనియర్ అసిస్టెంట్ మోహన్, రవితేజ, రమేష్, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## నిషేధిత గుట్కాలు అమ్మితే కఠినచర్యలు తప్పవు

*పాలకుర్తి, జూన్ 13 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఆదేశానుసారం కిరాణ షాపులను, పాన్‌షాపులలో తనిఖీలు నిర్వహించినట్లు ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు.గురువారం మండలకేంద్రంలోని కిరాణ షాపులను, పాన్‌షాపులలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిషేధిత గుట్కాలు గానీ అమ్మకూడదని అమ్మితే కఠినచర్యలు తప్పవని షాపు యజమానులకు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సానుకూల స్పందన

*పాలకుర్తి, జూన్ 13 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేణు, సోమేశ్వర్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని తమ సమస్యల పరిష్కారం కోసం కలిసినట్లు తెలిపారు. తమ సమస్యలను తెలుపగానే వెంటనే స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసినట్లు తెలిపారు.

## పీటీఐ లచే డీఈవోకు సన్మానం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జనగామ జిల్లాలో పనిచేస్తున్న పీటీఐలు (పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్) గురువారం జనగామ జిల్లాకేంద్రంలో డీఈవో కె.రామును ఘనంగా సన్మానించారు. తమకు రెన్యువల్ త్వరగా వచ్చినందున వారు ప్రత్యేకంగా డీఈవోకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈసందర్భంగా పీటీఐల సంఘం జిల్లా అధ్యక్షులు జె.దిలీప్‌కుమార్ మాట్లాడుతూ తమకు పాఠశాలలో విద్యాబోధన కోసం అవసరమైన కుట్టుమిషన్లు, మెటీరియల్ అందించినట్లయితే పిల్లలకు ఎక్కువ సేవలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం డీఈవో కె.రాము మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో పీటీఐల సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.రఘుపతి, కోశాధికారి మంజుల, పీటీఐలు జుబేదా, రమణకుమార్, భిక్షపతి, మహేందర్, అరుణ, రజిత, శారద, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రారంభమైన అడ్మిషన్లు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ జిల్లాలోని అంధ విద్యార్థుల కొరకు కరీంనగర్ జిల్లాకేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా మల్కాపూర్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి.నర్మద గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, అలాగే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో బోధించబడునని తెలిపారు. ఈ పాఠశాలలో ఉచితంగా విద్య, భోజన వసతి అందించబడునని, విద్యతోపాటు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణలో వివిధ కళల్లో శిక్షణ అందించబడునని తెలిపారు. ఈ పాఠశాలలో చేరుటకు 6నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి జిల్లా మెడికల్ బోర్డుచే జారీచేయబడిన సదరం సర్టిఫికెట్ 40శాతం నుంచి 100శాతం అంధత్వం కలిగిన బాలబాలికలు అర్హులు అని జనగామ జిల్లాకు చెందిన అంధ బాలబాలికలను వారి తల్లిదండ్రులు ఆ గ్రామాల్లోని ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు కరీంనగర్‌లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో చేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. మరిన్ని వివరాలకు 9494317315 / 9701190124 / 7396206959 / 9440338424 ఫోన్ నంబర్‌లలో సంప్రదించాలని తెలిపారు.

## ఎంపీ మల్లు రవిని కలిసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్

*గణపురం, జూన్ 13, (ప్రభాతవార్త*
పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైనా నాగల కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వైస్ చైర్మన్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల కొరకు పార్లమెంట్ లో ప్రజల సమస్యలపై గలమెత్తి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు పరకాల సన్ని గౌడ్ పాల్గొన్నారు.



## జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత కొట్టే సతీష్ నీ ఘనంగా సన్మానించిన కాటారం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

*కాటారం, జూన్ 13, (ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రమైన గారేపల్లి గ్రామానికి చెందిన కొట్టే సతీష్ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి తన గ్రామంలో బిజినెస్ స్థాపించి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, అలాగే స్వయంకృషి స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్నాడు. స్వచ్ఛంద సంస్థ ద్వారా కరోనా టైంలో మరణించిన వారికి అంత్యక్రియలు నిర్వహించడం, గ్రామంలో పేదవారికి సహాయం చేయడం మరియు పేద పిల్లలు చదువుకోవడంతో సహాయం అందించడం, పదో తరగతి పిల్లలకు ఫైనల్ ఎగ్జామ్స్ సమయంలో పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఫలితాలు సాధించిన అమ్మాయిలకు నగదు పురస్కారం కూడా ఇవ్వడం జరిగింది. స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వీరి యొక్క సేవలను గుర్తించి జాతీయ స్థాయిలోని బహుజన సాహిత్య అకాడమీ వారు 2024 సంవత్సరానికి జాతీయ సేవరత్న అవార్డును కొట్టే సతీష్ కు ప్రధానం చేశారు. ఈ అవార్డు రావడంతో తనపై ఇంకా భాధ్యత పెరిగిందని, రాబోయే కాలంలో కాటారం మండలంలో మరిన్ని సేవలు చేయడానికి స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ముందు ఉంటుందని కొట్టే సతీష్ తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత కొట్టే సతీష్ కు ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం అనంతరం వారు సతీష్ కు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాటారం మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు అనంతుల రమేష్ బాబు, అనంతుల శ్రీనివాస్, బచ్చు ప్రకాష్, పవిత్రం శ్రీనివాస్, మద్ది నవీన్ కుమార్, కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు టీజీ ఐసెట్-2024 ఫలితాలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 (ప్రభాతవార్త) :*
తెలంగాణ రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు సంబంధించిన టీజీ ఐసెట్ 2024 ఫలితాలను శుక్రవారం మధ్యాహ్నం 3గంటల 30నిముషాలకు హైదరాబాద్‌లో విడుదల చేస్తామని టీజీ ఐసెట్ కన్వీనర్ ఆచార్య నరసింహాచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి కేయూ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఏఎస్ ఆచార్య వెంకటరమణ ఆచార్య మహమూద్ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్ పాల్గొంటారని టీజీ ఐసెట్ కన్వీనర్ ఆచార్య నరసింహాచారి తెలిపారు.

# మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టు నాసిరకం పనులపై అవినీతిపై నిగ్గు తేల్చాలి

*నర్సంపేట, జూన్ 13, (ప్రభాతవార్త)*

ఎంతో ప్రచార ఆర్భాటంతో గత ప్రభుత్వంలో చేపట్టిన మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్ట్(కెఎల్ఐపి) ప్రజాధనం దుర్వినియోగానికి అవినీతికి ప్రత్యక్ష నిదర్శనంగా మారిందని తక్షణమే విచారణ పూర్తి చేసి నాసిరకం పనులను అవినీతిని నిగ్గు తేల్చాలని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారి నేతృత్వంలో రైతు సంఘం బృందం కాళేశ్వరం మేడిగడ్డ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో 25లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామనే లక్ష్యంతో సుమారు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్తో 240 టీఎంసీల సామర్థ్యంతో ప్రారంభించి పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్న గత టిఆర్ఎస్ కేసిఆర్



ప్రభుత్వం ఆచరణలో అందుకు విరుద్ధంగా నాసిరకం పనులతో తప్పుడు డిజైన్లతో కాంట్రాక్టర్ వద్ద కుమ్మక్కై అధికారులను తప్పుదోవ పట్టించి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగపర్చి అవినీతికి పాల్పడినట్లు కృంగిపోయిన పిల్లర్లు నెర్రెలు బారిన ప్రాజెక్టు పనులు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. ప్రాజెక్టు పనులు పూర్తయిన నేటికీ ఒక్క ఎకరానికి కూడా ప్రత్యక్షంగా నీరు అందించలేదని ప్రాజెక్టు అనుమతి కోసం కేంద్ర జల సంఘంకి పెట్టిన లెటర్లో ఒక విధంగా ఆచరణలో మరో విధంగా ప్రాజెక్టు పనులు జరిగినట్లు కనబ డుతుందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు సుందిళ్ల అన్నారం బ్యారేజ్ పరిస్థితి అదే విధంగా ఉందన్నారు. ఈ సందర్భంలో ఏఐఎడబ్ల్యుఎఫ్ రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, మహమ్మద్ ఇస్మాయిల్, సింగతి మల్లికార్జున్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వసుకుల సైదక్క, యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి, వస్కుల భరత్, బిఎల్ఎఫ్ బాధ్యులు అయితం నాగేష్, కార్మిక నాయకులు అప్పనపురి నర్సయ్య, మాలి ప్రభాకర్ పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మిత్రుడి పుట్టినరోజు సందర్భంగా సంజీవని ఆశ్రమంలో పండ్ల పంపిణీ

*నర్సంపేట, జూన్ 13, (ప్రభాతవార్త)*



నర్సంపేట పట్టణంలో గుడికందుల సనత్ తన ప్రాణ మిత్రుడు అయినా మాదాసు వెంకన్న పుట్టినరోజు సందర్భంగా గురువారం మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ సంజీవని ఆశ్రమంలోని వారికి పండ్లు, బ్రెడ్డు పంచడం జరిగింది. ఆ ఆదర్శవంత కార్యక్రమంలోవారి మిత్రులు వినయ్, మహేందర్, దేవేందర్, సంతోష్లు పాల్గొన్నారు.

## నర్సంపేటలో వర్షం జలమయమైన రోడ్లు

*నర్సంపేట, జూన్ 13, (ప్రభాతవార్త)*



నర్సంపేట పట్టణంలో గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి పట్టణంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. కొద్దిపాటి వర్షానికే పలు వీధులలో రోడ్లన్నీ నీటితో నిండుకుపోతున్నాయి. ముఖ్యంగా పాఖాల రోడ్డు ఏరియా, 15వ వార్డు ప్రముఖ వ్యాపారవేత్త సోల్తి సారయ్య నివాసముండే గల్లి చిన్న వర్షానికే జలమయాన్ని తలపిస్తుంది. ఇక్కడ నేషనల్ హైవే రోడ్డు ఎత్తుగా ఉండటం సైడు డ్రైన్లు అస్తవ్యస్తంగా ఉండటంతో తేలికపాటి వర్షం పడితేనే వీది అంతా జలమయమై ఇండ్లలోని నిండుకుపోతుంది. దీంతో ఆ ఏరియా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మాధన్నపేట రోడ్డు వంపులో ఉండటంతో ఎప్పుడు వర్షం కురిసిన రోడ్డంతా చెరువును తలపింప చేస్తుంది. సైడు కాల్వలు నిండి రోడ్డుపైకి నీరు రావడంతో వర్షం పడితే ప్రయాణికులతో పాటు ఈ ఏరియాలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాలలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి.

## ఎదురెదురుగా వెళ్తున్న రెండు లారీలు ఢీ

*నర్సంపేట, జూన్ 13, (ప్రభాతవార్త)*



ఎదురెదురుగా వెళ్తున్న రెండు లారీలు ఢీకొన్న ఘటన నర్సంపేట-నల్లబెల్లి జాతీయ ప్రధాన రహదారి ఇటుకాలపల్లి సమీపంలో గురువారం చోటుచేసుకుంది. మల్లంపల్లి నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న లారీని ఎదురుగా వచ్చిన మరో లారీ ఢీకొట్టింది. ఈ ఘటలో ఒకరికి గాయాలయ్యాయి. రోడ్డుపై ఈ ప్రమాదం జరగడంతో ఇరువైపులా కొద్దిసేపు ట్రాఫిక్ ఏర్పడింది.

## మద్యం మత్తులో లారీ డ్రైవర్ మైసమ్మ గుడి కి ఢీ

*భూపాలపల్లి రూరల్, జూన్ 13, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి జయశంకర్ ప్రధాన జాతీయ రహదారి పై గురువారం ఉదయం మైసమ్మ గుడిని లారీ డ్రైవర్ మద్యం మత్తులో గుడికి ఢీకొట్టగా గుడి పూర్తిగా ధ్వంసం అయ్యింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలు అవడంతో స్థానికులు 108 కి సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడిఎ

*ఖానాపురం, జూన్ 13, (ప్రభాతవార్త)*

మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఏడిఏ నగేష్ గురువారం తనిఖీ చేశారు. మండలంలోని అశోక్నగర్, బుధరావుపేట, ధర్మరావుపేట, ఖానాపూర్లోని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఖానాఊర్లో పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు(జీలుగ) రైతులకు ఇచ్చేటువంటి ఆన్లైన్ పర్మిట్లు అమ్మకాలు, విత్తన స్టాకు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే షాపుల్లో విత్తన డీలర్లు కేవలం ప్రభుత్వ అనుమతి ఉన్నటువంటి విత్తనాలు మాత్రమే రైతులకు విధిగా బిల్లు ఇస్తే, గరిష్ట అమ్మకపు ధరను మించకుండా మాత్రమే అమ్మాలని సూచించారు. సీలు ఉన్నటువంటి విత్తన సంచిలను మాత్రమే రైతులకు విక్రయించాలని, లూజు సంచులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకూడదని తెలిపారు. విత్తన చట్ట నిబంధనలకు లోబడి మాత్రమే రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, లేకపోతే విత్తన చట్టమును అనుసరించి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీని పరామర్శించిన జడ్పీటిసి తిరుపతి రెడ్డి

*చిట్యాల, జూన్ 13, (ప్రభాతవార్త)*



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన ఎండి అలీమ్ అనే తాపి మేస్త్రీ ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న టేకుమట్ల జెడ్పీటిసి పులి తిరుపతి రెడ్డి అలీమ్ను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పోలవేణి కోశాలు, గ్రామస్తులు బుర్ర శంకర్, కటుకం ప్రభాకర్, కోమండ్ల రాములు, సూర కుమారస్వామి, పంచిక మహేష్, రవి, సిద్దు, రమేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఫిజిక్స్ విభాగాధిపతిగా డాక్టర్ మంజుల బాధ్యతలు స్వీకరణ

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 (ప్రభాతవార్త :*



కేయూ ఫిజిక్స్ విభాగ నూతన అధిపతిగా డాక్టర్ జి.మంజుల ప్రస్తుత విభాగ అధిపతి ఆచరి సి.జె.శ్రీలత నుంచి బాధ్యతలు స్వీకరించారు. కేయూ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ జి.మంజుల 2010వ సంవత్సరంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఎన్సీసీ ఆఫీసర్గా కూడా పనిచేశారు. 2019-2021సంవత్సరాలలో భౌతికశాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా కూడా పనిచేశారు. 22కి పైగా జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు. ఉత్తమ ఎన్సీసీ ఆఫీసర్గా, అంతర్జాతీయ ఉత్తమ పరిశోధన పత్ర అవార్డులు పొందారు. డాక్టర్ మంజులను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు


*నల్లబెల్లి, జూన్ 13, (ప్రభాతవార్త)*



మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపెల్లి కోటిలింగాచారి కుమారుడు కొత్తపెల్లి ప్రణీత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. అనంతరం చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, నాయకులు మామిండ్ల మోహన్ రెడ్డి, నల్ల శ్రీనివాస్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, చింతనూరు సూర్యనారాయణ, నాగెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపడి తాడిచెట్టు ధ్వంసం

*దుగ్గొండి, జూన్ 13, (ప్రభాతవార్త)*



మండలంలోని మల్లంపల్లి గౌడ సహకార సంఘం పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్నా తాడిచెట్టుపై పిడుగు పడటంతో ధ్వంసం అయింది. మధ్యాహ్నం వీచిన గాలివాన బీభత్సానికి గుండబోయిన సంతోష్ గౌడ్కు చెందిన తాడిచెట్టుపై పిడుగు పడింది. అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పిడుగు పాటుకు చెట్టు ధ్వంసం కావడంతో ఆర్థికంగా నష్టం జరిగిందని సంతోష్గౌడ్ తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పేదింటి ఆడపిల్లలకు గొప్పవరం

**భూపాలపల్లి శాసనసభ్యులు**

**సత్యనారాయణరావు**

*టేకుమట్ల, జూన్ 13, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లలకు గొప్ప వరం అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు గురువారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గల ఎమ్మార్సీ భవనంలో స్థానిక తాహశీల్దార్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి భూపాలపల్లి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 మంది ఎస్సీలకు 17 మంది బీసీలకు ఇద్దరు మైనార్టీలకు గాను ముప్పై



ఒక్క లక్షల మూడు వేయిల ఐదు వందల 96 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించడం వారి ఆర్థిక పురోభివృద్దిని ప్రోత్స హించినట్లు అవుతుందని, ఆర్థికంగా వెనుకబాటు గురైన పేదవారికి ఈ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల ద్వారా అందించే డబ్బులు వాడిది ఒక చేయూతనిస్తాయని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అర్హులైన ఇల్లు లేని నిరుపేదలందరిని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ లాంటి అనేక బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమ ధ్యేయం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రతి పేదవారికి సంక్షేమ సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయని, గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి పైరవీకారులను ఆశ్రయించవద్దని ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ కే విజయలక్ష్మి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, వెల్లంపల్లి ఎంపిటిసి సంగి రవి, దుబ్యాల ఎంపిటిసి బిక్కినేని అనిత సంపత్‌రావు, ఆయా గ్రామల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## నేడు మెగా రక్తదాన శిబిరం

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో ఐటి మాస్టర్ కంప్యూటర్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరంను నిర్వహించటం జరుగుతుందని నిర్వాహకులు శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ రక్తదాతల దినోత్స వాన్ని పురస్కరించుకొని ఆపదలో ఉన్న మరొక సాటి మనిషికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే శిబిరంకు రక్తదాతలు హాజరు కావాలని కోరారు.

## కేంద్రమంత్రులకు అధికార ప్రతినిధి అభినందనలు

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*



డిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా జి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ పదవి బాధ్యతలు చేపట్టగా మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, ఎంఎల్ఎ రాజాసింగ్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డిసత్యపాల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మీలో ఒక్కడిగా ఉంటా మీ కష్టాల్లో పాలు పంచుకుంటా

**-కార్మికులు సంఘటితంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం**

**-హమాలీ సంఘ సమావేశంలో దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హమాలీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం హాజరై మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని అన్నారు. కార్మికుల అభివృద్ధి కోసం అనేక సంఘాలతో నిరంతరం మాట్లాడి వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తానని, మీ యొక్క సమస్యలను కూడా పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్మికుల కోసం మే మాస ఉత్సవాలను 30 రోజులు నిర్వహించమని, ఈ సంవత్సరం ఎలక్షన్ కోడ్ ఉన్నందు వల్ల మూడు రోజులు మాత్రమే తెలిపారు. గతంలో



నిర్వహించిన మే మాసోత్స వం కార్యక్రమాలను గురించి కేసిఆర్ అడిగి తెలుసుకున్నారని అది విన్నప్పటి నుండి కార్మికుల కోసం వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను రూపొందించారని అందులో భాగంగా 33 జిల్లాల్లో కార్మిక భవన నిర్మాణాల కోసం భూమిని కేటాయించడం జరిగిందన్నారు. కార్మికుల కోసం ఉచిత హెల్త్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు, వారి యొక్క పిల్లల చదువుల కోసం ఆర్థిక అవసరాలు తీర్చడానికి ఎంతగానో ఈ సంఘాలు ఉపయోగపడుతాయని, వారికి తనవంతుగా చేయూతను అందిస్తానని అన్నారు. ఆటో కార్మికులు తాపీ మేస్త్రీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు రిక్షా కార్మికులు పేపర్‌బాయ్స్ షాప్‌లో పనిచేసేటువంటి కార్మికులు హోటల్స్‌లో పనిచేసేటువంటి కార్మికులు ఇలా అనేక సంఘాలతో మమేకమై పనిచేస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారానికి నిరంతరం తోడ్పడుతానన్నారు. ఏ ఇబ్బందుల్లో ఉన్న మీకు అండగా ఉండి. మీలో ఒక కుటుంబ సభ్యుడిగా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు. మీ సమస్యలను కూడా ఓనర్స్ దృష్టికి తీసుకువెళ్లి హమాలీల హమాలీల కూలీల రేట్లు పెంచేందుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సంజీవ్, ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాదరబోయిన కొమురయ్య, ఉపాధ్యక్షులు గొంగళ్ల వెంకన్న, కార్యదర్శి నన్నబోయిన రవి, కార్యవర్గ సభ్యులు మల్లేష్, రామ్మూర్తి, కుమారస్వామి, రాములు, కొండయ్య, యాకయ్య, అంజయ్య, రాజు, దేవేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపై కుమారుడు దాడి

**-చెల్లి కళ్యాణలక్ష్మి డబ్బులు ఇవ్వలేదని ఘాతుకం**

**-పోలీసులకు పిర్యాదు చేసిన తల్లి,కూతురు**

*బయ్యారం,జూన్13,ప్రభాతవార్త*

కళ్యాణలక్ష్మి చెక్కును బాధితురాలికి అందకుండా తల్లిపై, చెల్లిపై దాడిచేసి భయబ్రాంతులకు గురిచేసి చెక్కును బ్యాంకులో జమచేసి తల్లిచేతిలోని బ్యాంకు పుస్తకాన్ని చింపివేసి అక్కడ నుండి ఉడాయించిన కుమారుడు లబోదిబో మంటున్న తల్లికూతుర్లు న్యాయం చేయాలని వేడుకోలు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకట్రాంపురం పరిధిలోని శెట్టి రేణుక, కూతురు శెట్టి సౌజన్య గత 15 నెలల క్రితం వివాహం జరుగగా కళ్యాణలక్ష్మి పథక కింద ధరఖాస్తు చేసుకొని ఈ నెల 12న అధికారుల నుండి చెక్కును తీసుకోవడం జరిగింది. దీనిపై కన్నసిన శెట్టి థామస్ తల్లి నుండి కళ్యాణలక్ష్మి చెక్కును బ్యాంకులో వేసి వాటిని కాజేసేందుకు తల్లిని బైక్‌పై తీసుకొచ్చే క్రమంలో దాడిచేసినట్లు తెలిపారు. ఎస్‌బిఐ బ్యాంకులో చెక్కు డిపాజిట్ చేసే క్రమంలో విచక్షణ కోల్పోయి తల్లిపై కుమారుడు దాడి చేసినట్లు తెలిపారు. నేను విలేకరిని నన్ను ఎవరు ఏం చేయలేరని రోజు భయబ్రాంతులకు గురిచేస్తున్నాడని తెలిపారు. శెట్టి రేణుక బ్యాంకు అకౌంట్, ఏటిఎం కార్డు కుమారుడి వద్ద ఉన్నాయని వాటిని ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు.

-దీనిపై ఎస్సై ఉపేందర్‌ను వివరణ కొరగా తల్లి, కూతురు పిర్యాదు చేశారని దీనిపై విచారణ జరిపి కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.



# కొత్త గనుల ఏర్పాటుకు ఏఐటియుసి కృషి

**కార్మికుల సొంతింటి కల నెరవేర్చుతాం**

**వయోపరిమితి పెంపు ఘనత**

**ఏఐటియుసిదే**

**ఏఐటియుసి ప్రధాన**

**కార్యదర్శి రాజ్‌కుమార్**

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*

డిపెండెంట్ ఉద్యోగాల కాలపరిమితి పెంచిన ఘనత ఏఐటియుసిదే అని, సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌కు అసిస్టెంట్



బ్రాంచి సెక్రటరీ ఎండి ఆసీఫ్‌పాషా, ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ డిపెండెంట్ వయస్సును 35 నుండి 40 సంవత్సరాలు చేసిన ఘనత ఏఐటియుసిదే అన్నారు. సింగరేణి ఎన్నికల్లో మెనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేర్చటం జరుగుతుందన్నారు. సింగరేణి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త గనుల ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడించారు. కార్మికులకు రావల్సిన లాభాల వాటా త్వరలోనే రావటానికి పోరాటం చేస్తామని, సోంతింటి కలను సైతం అమలు చేయిస్తామన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణిలోని కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు ఏఐటియుసి చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతంగి రాంచందర్, నాగేంద్రబాబు, రాజేందర్, తుమ్మలపల్లి శ్రీనివాస్, సమ్మిరెడ్డి, కూరపాటి శ్రీనివాస్, చుక్కయ్య, ఎస్ తిరుపతి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రకాష్, సుధాకర్, రమేష్‌రెడ్డి, సికిందర్, రామక్రిష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మా బతుకులు ఇప్పటికైనా మారుతాయా

**-ముఖ్యమంత్రిని కలసిన**

**ఆర్ఎంపి,పిఎంపి నాయకులు**

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జూన్13,(ప్రభాతవార్త)



జిల్లాలోని ఆర్ఎంపి, పిఎంపి యూనియన్ రాష్ట్ర కమిటీనాయకులు నేతి రాజేశ్వర్ ఆధ్వర్యంలో, మహబూబాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు గౌరోజు రవీందర్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపి, పిఎంపిలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. ఆర్ఎంపిలు గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్ఎంపి, పిఎంపిలు తమ కుటుంబాలను పోషించుకుంటూ ప్రజాసేవ చేస్తున్నామని తెలిపారు. అయితే అర్హత ఉన్న ఆర్ఎంపిలు, పిఎంపిలను తమ వృత్తిని కొనసాగించాలని వారు కోరారు. గత అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తున్నామని ఇప్పుడు మేం ఏంచేసి బ్రతకాలి మా కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని వారు అయోమయంలో ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. గత ప్రభుత్వం శిక్షణ ఇప్పిస్తామని ఇవ్వకుండా మమ్ములను మోసం చేశారని ఇప్పటికైనా నూతన ప్రభుత్వం మాకు శిక్షణ ఇప్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్ఎంపి, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇప్పిస్తామని, మాపై దాడులు జరుగకుండా చూస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. వారి వెంట వివిధ జిల్లాల నాయకులు, మండలాల నాయకులు ఉన్నారు.





## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు

**-మరిపెడ సిఐ హతిరాం**

మరిపెడ,జూన్13,(ప్రభాతవార్త)



మండలంలో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.హతిరాం హెచ్చరించారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని బొడతండా, మండలంలోని జర్పుల తండాలో సిబ్బందితో కలిసి గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 50లీటర్ల గుడుంబా, పటికను స్వాదీనం చేసుకొని 750లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి అందుకు బాధ్యులైన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చట్టానికి లోబడి తమ జీవితాలను సుఖసంతోషాలతో గడుపాలన్నారు. ఎవరైనా గుడుంబా కాచినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ గ్రామాల్లో ఎవరైనా అక్రమ వ్యాపారాలకు పాల్పడితే వారి వివరాలను పోలీస్ స్టేషన్‌లో తెలుపాలన్నారు. సమాచారం చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విషవాయువులు వెదజల్లే విద్య హెర్బ్స్ కారం మిల్లు మాకొద్దు

**-తహాశీల్దారుకు వినతిపత్రాల అందజేత**

మరిపెడ,జూన్13,(ప్రభాతవార్త)



మున్సిపాలిటి కేంద్రంలో గత కొంతకాలంగా విషవాయువులు వెదజల్లుతూ ప్రజలలో వివిధ రుగ్మతలకు కారణమవుతున్న విద్య హెర్బ్స్ ఫ్యాక్టరీని తక్షణమే మూసివేయాలని మరిపెడ గ్రామస్థులు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట తొలుత సమావేశమై కమిషనర్ వెంకటస్వామికి ఫ్యాక్టరీ వల్ల కలిగే అనర్ధాలను వివరించారు. అనంతరం తహాశీల్దారు కార్యాలయంలో డిప్యూటి తహాశీల్దారు రాజుకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు ఫ్యాక్టరీ వలన కలిగే దుష్ప్రభవాలను వివరించారు. ఇప్పటికే కారం మిల్లు వ్యర్ధాలతో గ్రామశివారులోని నల్ల చెరువు కలుషితమైన చేపల ఉత్పత్తి పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఫ్యాక్టరీ వ్యర్ధాల వలన సమీపంలోపి పంట పొలాలు, మామిడి తోటల్లో ఉత్పత్తి తగ్గుతుందన్నారు. అక్రమంగా వివిధ ప్రభుత్వ శాఖల అనుమతులను తెచ్చుకొని మిర్చి ఫ్యాక్టరీ నిర్మించారని కలెక్టరుకు పిర్యాదు చేశారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న మిర్చిఫ్యాక్టరీని పూర్తిగా మూసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంట్ల గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ అజీజ్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, రాజు, భరత్, సతీష్, భద్రయ్య, శివ, భరత్, శివశంకర్, అజయ్, బాలకృష్ణ, సాదిక్, వీరన్న, రాజు, చొక్కం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం

మహబూబాబాద్,జూన్13,(ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల హైద్రాబాద్‌లో చంద్రబాబునాయుడని కలువగా త్వరలోనే తెలంగాణలో ఖాళీగా ఉన్న రాష్ట్ర అధ్యక్షున్ని నియమించి పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి స్థానిక ఎన్నికల్లో పోటీచేద్దామని హామి ఇచ్చినట్లు తెలిపారు. టిడిపి పార్టీ తెలంగాణలో గత 20సంవత్సరాల నుండి అధికారంలోకి లేకపోయినా నాయకులు పార్టీని వీడినా కార్యకర్తలు చెక్కుచెదరకుండా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో పార్టీని వీడిన వారు తిరిగి పార్టీలోకి రావాలని వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని పిలుపునిచ్చారు.

## ఆశాలకు ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని రద్దు చేయాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

మహబూబాబాద్,జూన్13,(ప్రభాతవార్త)



గత అనేక సంవత్సరాలుగా ప్రజానికానికి వైద్యసేవలు అందిస్తూ అనుభవాన్ని గడించిన ఆశా వర్కర్లకు మళ్లీ కొత్తగా ఎగ్జామ్స్ పెట్టాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 33సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన అనేక రకాల శిక్షణలు తీసుకున్నారన్నారు. రిజిస్టర్లు రాయడం, ఆన్‌లైన్ పనిచేయడం, ప్రజలకు మందులు అందజేస్తూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలతో పాటు ప్రజలందరికి ఆరోగ్య సేవలందిస్తున్నారన్నారు. ఆశా వర్కర్లకు ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా ప్రధానం చేసిందని గుర్తుచేశారు. ఇన్ని పనులు చేస్తు ఇంత సీనియారిటి ఉన్న ఆశాలకు కొత్తగా ఎగ్జామ్స్ పెట్టి వారి జ్ఞాపకశక్తిని మరల నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ రూ.50లక్షలు చేయాలని, వారు మరణించినప్పుడు అంత్యక్రియలకు రూ.50వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మల్లయ్య, నాగన్న, ఆశా యూనియన్ జిల్లా నాయకులు ఉపేంద్ర, సుజాత, కాలేశ్వరి, ఆసియా, సునిత, రమ, నిర్మల, జ్యోతి, సంధ్య, పుష్ప, ప్రమీల, రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులను నమ్మించి ఉడాయించిన వ్యాపారి

**-లబోదిబో మంటున్న అప్పుఇచ్చిన బాధితులు**

బయ్యారం,జూన్13,(ప్రభాతవార్త)

మండలకేంద్రంలోని గాంధీసెంటర్ సమీపంలో కిరాణ, రియల్ ఎస్టేట్ వ్యాపారి స్థానికులను మాయమాటలతో నమ్మించి పెద్దమొత్తంలో బాధితుల నుండి అప్పుల రూపంలో తీసుకొని ఉడాయించినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని కైరంకొండ గణేష్ వారి కుటుంబికులు గత 60సంవత్సరాల నుండి కిరాణం నడిపిస్తూ వారి అవసరాల కోసం స్థానికులను, శ్రేయోభిలాషులను, స్నేహితుల వద్ద భారీ మొత్తంలో నగదును వడ్డికి తీసుకొని ఉడాయించాడు. ఈ నెల 9నుండి షాప్ షెటర్‌కి తాళాలు వేసి ఉండడంతో అనుమానం ఇచ్చిన స్థానికులు ఆరా తీయగా బాధితుల నుండి తీసుకున్న డబ్బులు ప్రామిసరి నోట్ కాగితాలను పలువురికి రాసిఇచ్చినట్లు చర్చించుకుంటున్నారు. గురువారం అప్పులు ఇచ్చిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై ఎస్సై ఉపేందర్‌ను వివరణ కోరగా కైరంకొండ గణేష్‌కు పలువురు డబ్బులను అప్పుగా ఇచ్చినట్లు ఉన్నాయని మా డబ్బులు ఇప్పించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు తెలిపారు. దీనిపై బాధితులతో ఎస్సై మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు కోర్టు ద్వారా లీగల్‌గా పరిష్కరించుకోవాలని వారికి సూచించినట్లు తెలిపారు.



## గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

కురవి,జూన్13,(ప్రభాతవార్త)




ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10సంవత్సరాలుగా ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారన్నారు. నూతన ప్రభుత్వం సర్వే చేయించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మౌళిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, శ్రీనివాస్, వీరన్న, సత్యనారాయణ, పద్మావతి, నాగమణి, మల్లమ్మ, రుక్మిణి, రజిత, మంగమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లిప్‌కార్డులో జాబ్‌మేళా

మహబూబాబాద్,జూన్13,(ప్రభాతవార్త)

జిల్లాలోని ఫ్లిప్‌కార్డు సంస్థలో డెలివరి బాయ్స్‌గా పనిచేయుటకు 10వ తరగతి విద్యార్హత కలిగి 18సంవత్సరాలు పైబడిన వారు నేడు జిల్లా కలెక్టరేట్‌లోని రెండవ అంతస్థులో నిర్వహించే జాబ్‌మేళాకు హాజరుకావాలని జిల్లా ఉపాధి అధికారి ఆర్.డి.ఎస్.వి రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు అకౌంట్ వివరాలతో హాజరు కావాలన్నారు. నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు హెచ్.ఆర్ మేనేజర్ బి.జ్ఞానకీర్తి నెంబర్: 8374054911 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం అవగాహాణ

ఇనుగుర్తి, జూన్ 13, ప్రభాతవార్త




మండలంలోని చిన్నముప్పారం గ్రామంలోని రైతు వేధికలో గురువారం మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ సంచాలకులు సంధ్యారాణి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ... విత్తనాలను కొనుగోలు చేసెటపుపడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపరాలైన పెసల్లు, కందుల వైపు రైతులు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ డైరెక్టర్ సుధారాణి, శాస్త్రవేత్త ఉమారెడ్డి, ఎంపిటీసి జగన్, సొసైటీ చైర్మెన్ గుండా వెంకన్న, కిషోర్, క్రాంతి, ముజాహిద్ రైతులు నేతాజీ, గోపాల్‌రెడ్డి, యాకన్న, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## బాయిల్డ్‌మిల్లులో దొంగల హల్చల్

దంతాలపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీకనకదుర్గ బాయిల్డ్‌మిల్లులో దొంగల హల్చల్ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బాదితుడు మిల్లు యజమాని గుగులోతు రామునాయక్ ఈ మేరకు స్దానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుధవారం రోజున మిల్లులో మిషన్లు అపహరణకు గురైయ్యాయని గ్రహించిన తాను పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించామని, అపరహారణకు గురైన మిషన్ల విలువ రూ. 25లక్షలు ఉంటుందని తెలిపారు.

## సంస్దల స్దాపనతో యువతికు ఉపాధి లబిస్తుంది : ఎస్సై కురుణాకర్

దంతాలపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

ఏదేని సంస్దలు తమతమ వ్యాపారాలు చేసుకోవడానికి స్దాపించే సంస్దలతో అయా ప్రాంతాలకు చెందిన యువతకు ఉపాధి లభిస్తుందని స్దానిక ఎస్సై కరుణాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో శక్తిడెయిరీ శక్తి మిల్క్ పార్లర్‌ను ఆయన ఎస్సై మార్కేటింగ్ మెనేజర్ రమేష్‌రెడ్డితో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిలం బోర్డు సభ్యులు చీకటి మహేష్, సెల్సు మేనేజర్లు రాకేష్, గణేష్, సురేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన విధి విధానాలవల్ల పర్యావణ పరిరక్షణ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :



సమర్థవంతమైన విధి విధానాలవల్ల పర్యావణ పరిరక్షణ అని విశ్రాంత రసాయన శాస్త్ర ఆచార్యులు ఆచార్యసోము శ్రీహరి అన్నారు. విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో విభాగ అధిపతి ఆచార్య టి.సవితా జ్యోత్స్న సారథ్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుల మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో పర్యావరణ కాలుష్యం అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేశారు. ముఖ్యంగా వ్యవసాయంలో సాగుభూమిపై విచ్చలవిడిగా పరిమితికి మించి రసాయనాల వాడకం, గృహ, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం, ఉపాధి, వ్యవసాయం పేరుతో అటవీని నాశనం చేయడం, నగరాలు, పట్టణాలలో చెట్లను పెంచలేకపోవడం, సాంకేతికత అభివృద్ధి తరుణంలో ఆధునిక యంత్రాలు, వాహనాల ద్వారా వచ్చే ధ్వని, వాయుకాలుష్యం పెరగడంతో మానవ జీవనంపై అత్యంత ప్రభావం చూపెడుతున్నాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ పర్యావరణ స్పృహ కలిగి ఉన్నప్పుడే భూ గ్రహాన్ని కాపాడగలం అన్నారు. కేవలం ప్రభుత్వంపై బాధ్యత పెట్టడం కూడా సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతోపాటు పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సంపూర్ణ అభివృద్ధి

-ప్రతి కార్యకర్తకు గుర్తింపు అభిస్తుంది

-అర్హులందరికీ సంక్షేమ పథకాలే లక్ష్యం

-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జూన్ 13, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలతో పాటు పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారందరికీ సంపూర్ణ న్యాయం జరుగుతుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం లలితా కన్వెన్షన్ హాల్‌లో ఎంపీ కడియం కావ్య అభినందన సభ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే కార్యకర్తలు చిందించిన రక్తం, చెమట ఫలితమే అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని ఇంటికి సిమెంట్ లేకుండా ఎలా కట్టలేమో పార్టీకి కూడా కార్యకర్తలు లేనిది పార్టీ పటిష్టంగా ఉండదని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ఇదే క్రమశిక్షణతో పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతీ ఒక్కరికీ సముచిత స్థానం దక్కుతుందని అన్నారు. తీని కోసం కార్యకర్తలు ఓపికగా ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతీ ఇక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పాక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందించాలన్నారు. దీనికోసం సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డాక్టర్ కడియం కావ్య గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. తండ్రి కడియం శ్రీహరికి తగ్గ తనయగా కడియం కావ్య పేరు తెచ్చుకోవాలని సూచించారు. రాబోయే రోజులల్లో మంచి రాజకీయ భవిష్యత్ ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజరవర్గాలను సమ దృష్టితో చూడాలని సూచించారు. అభివృద్ధిలో అగ్రగామిగా పరకాల నియోజకవర్గం ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు లేవని చెప్పారు. పరకాల నియోజకవర్గంలో విద్యా, వైద్యంలో చాలా వెనకబడి ఉన్నాం దానిని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. పరకాలకు విద్య, వైద్యం, వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. వచ్చే నాలుగు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, గత 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించి అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, మున్సిపల్ చైర్మన్ సోదా అనితా రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి పాడి కల్పనాదేవి, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పరకాల నడికూడ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పరకాలలో నర్సంపేట మార్క్ చూపిస్తా!**

**వార్త కథనాన్ని ప్రశంసించిన ఎమ్మెల్యే**

పరకాల సెగ్మెంట్‌లో నర్సంపేట మార్కు కనిపించేనా? అనే వార్త కథనాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రశంసించారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఎంపీ కడియం కావ్య అభినందన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ నెల 11న వార్తలో ప్రచురితమైన పరకాల నియోజకవర్గంలో, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఆ మార్కును సాక్షాత్కరిస్తారనే వార్త ప్రచురితం కాగా ఈ విషయాన్ని ఆ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రశంసించడం గమనార్హం.



## తొర్రూరు వార్త

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నర్సింహులపేట, జూన్ 13, ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంపిఎచ్ఈఓ యాకయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక అస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... వానాకాలం దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు పరసరాల పరిశుభ్రతను పాటించుకుంటూ ప్రతి రోజు వేడి ఆహారంను తీసుకోవాలని పలుజాగ్రత్తలను వివరిస్తూ అవగాహాణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సిచ్ఓ బాలాజీ, హెల్తు అసిస్టెంట్ శ్రీనివాస్, సత్యనారాణ, ఏఎన్ఎం ప్రసన్నకుమారీ, కృష్ణవేణి, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గుడుంభా దందా

### పట్టించుకోని అధికారులు

నర్సింహులపేట, జూన్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలోని పలుగ్రామాలు, తండాల్లో గుడుంభా దందా కొనసాగుతుంది. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గుడుంబాను నియంత్రించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి మండలంలో మాత్రం ప్రభుత్వ ఆదేశాలను ఆమలు చేయడంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టింపు లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన సంబందిత శాఖల అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గుడుంబాను నియంత్రించాలని మహిళలు కోరుతున్నారు.

## ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలి

నర్సింహులపేట, జూన్ 13, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కారానికై చేపట్టిన ప్రజాపాలనలో ప్రజలనుండి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని బిజేపి రాష్టనాయకులు అన్నావజ్జల సూర్యప్రకాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....గత రెండు నెలలు వరుసగా ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోలేక పొయిందని, ఇప్పటికైన ప్రజాపాలన ధరఖాస్తులను పరిశీలించి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడానికి అధికారులు కృషి చేయాలన్నారు.

## గుడుంబా స్దావరాలపై పోలీసుల దాడులు

ఇనుగుర్తి, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని కోమటిపల్లి శివారు తారాసింగ్ తండాలో గురువారం పోలీసులు గుడుంబా స్దావరాలపై ఎస్సై వంశీధర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...గుడుంబా స్దావరాలపై దాడులు నిర్వహించగా 2వందల లీటర్ల పానకాన్ని ద్వంసం చేయడంతోపాటు 15లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# రేగొండలో దొంగల బీభత్సం

## -అర్ధరాత్రి పూజారి ఇంట్లో చోరి

## -తొమ్మిది తులాల బంగారం, వెండి అపహరణ

*రేగొండ, జూన్ 13, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో బుధవారం అర్థరాత్రి దొంగల బీబత్సం సృష్టించారు. మండల కేంద్రానికి చెందిన పూజారి ఇంట్లో భారీ బంగారం, వెండి, నగదును అపహరించారు. బాధితులు పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రేగొండ గ్రామానికి చెందిన సముద్రాల సురేష్ ఆచార్యులు-పద్మావది దంపతులు గత మూడు రోజుల క్రితం అత్యవసర పనులపై హైదరాబాదులో ఉన్న వారి కూతురు సగృహానికి వెళ్ళారు. ఇదే అదునుగా చేసుకున్న గుర్తు తెలియని దుండగులు వారి పహారి గోడ మీది నుండి వెళ్లి ఇంట్లో ఉన్న బీరువా ను తెరిచి 9 తులాల బంగారం, వెండి ఆభరణాలు, 5వేల నగదును అపహరించారు. కాగా దొంగలు పహరి గోడ దూకి వెళ్తుండగా శబ్దం వచ్చి ఇంటి పక్కనే ఉన్న ప్రశాంత్ చారి, భరత్ అనే ఇద్దరు యువకులు గమనించి దొంగలను వెంబడించగా మసీదు దారి నుండి తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు. ఊరిలో ఉన్న మరికొంతమంది సమాచారం అందించి అందరూ కలిసి గాలించగా వాటర్ ట్యాంక్ ప్రక్కన ఖాళీ స్థలంలో అనుమానాస్పదంగా బైక్ పార్క్ చేసి ఉండగా పోలీస్ లకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ద్విచక్ర వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న సురేష్ ఆచార్యులు హుటా హుటిన గురువారం తెల్లవారుజామున ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో చూడగా 9 తులాల బంగారంతో పాటు వెండి ఆభరణాలు ఐదువేల నగదును అపహరించుకపోయినట్లు గుర్తించారు. సంఘటన స్థలానికి చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది, క్లూస్ టీం కలిసి ఫింగర్ ప్రింట్స్ ను సేకరించారు. భాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు.

# అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

## -55కేజిల ఎండుగంజాయి స్వాదీనం

## -గార్ల-బయ్యారం సిఐ రవికుమార్

*గార్ల,జూన్13,ప్రభాతవార్త*




గంజాయి సగ్లింగ్ చేస్తున్న అంతరాష్ట్ర ముఠాను అరెస్ట్ చేసినట్లు గార్ల-బయ్యారం సిఐ భూక్య రవికుమార్ తెలిపారు. గురువారం ఆయన వివరలు వెల్లడిస్తూ ఎస్సై జీనత్‌కుమార్ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రైల్వేస్టేషన్ సమీపంలో ఒ మహిళ మూడు ట్రాలి బ్యాకులు, ఒకటి భుజానికి వేసుకొని స్టేషన్ నుండి నెహ్రూసెంటర్‌కు వస్తున్న క్రమంలో పోలీసులను చూసి తిరిగి రైల్వే స్టేషన్‌కు వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు గమనించి చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలిపారు. ఆమె వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా సుమారు 55కేజిల బరువు గల 29గంజాయి పాకెట్‌లు బయటపడ్డాయి. సదరు మహిళను విచారించగా ఒడిస్సా రాష్టానికి చెందిన రాకేష్‌పంకా గ్రామానికి చెందిన లిల్లిమాలిక్‌గా గుర్తించడం జరిగిందన్నారు. ఒడిస్సా రాష్ట్రం నుండి ముంబైకి గంజాయి రవాణా చేయుటకు రైలులో ప్రయాణిస్తున్న క్రమంలో రైలులో పోలీసులు తనిఖీ చేస్తున్న క్రమంలో భయంతో గార్ల స్టేషన్‌లో దిగి గార్ల పోలీసులకు చిక్కిందన్నారు. ఆమె వద్ద నుండి గంజాయిని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయిని పట్టుకోవడంలో కృషిచేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించారు. ఈ సమావేశంలో ఎఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది పుష్ప, మంగిలాల్, మహ్మద్ సిరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటను గుడుంబా రహిత జిల్లాగా మార్చాలి

## -గుడుంబా స్థావారాలపై పోలీసుల ఉక్కుపాదం

## -1,60,800విలువ గల నాటుసారాయి ద్వంసం

## -11,10,000విలువ గల పానకం ద్వంసం

## -జిల్లా పోలీస్ యంత్రాంగం

*మహబూబాబాద్,జూన్13,ప్రభాతవార్త*





జిల్లాలో గుడుంబా స్థావరాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి నుండి ఎవరైనా గుడుంబా కాస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు గురువారం జిల్లాఅంతటా గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 42కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రూ.1,60,800 విలువ గల 402లీటర్ల నాటుసారా, రూ.11,10,000 విలువ గల 11,100లీటర్ల బెల్లం/చెక్కెర పానకాన్ని ద్వంసం చేసినట్లు తెలిపారు. జిల్లాలో గుడుంబా స్థావరాలకు చోటులేదని ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పటిక, బెల్లం అక్రమ రవాణాపై దృష్టిపెట్టాలన్నారు. గుడుంబా వల్ల జరిగే నష్టాలను అన్ని గ్రామాల్లో ప్రజలకు, గుడుంబా తయారీదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ దాడుల్లో 142మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారని వారందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ ఉపాధి కూలి మృతి

### -పరామర్శించిన ఎంపీడీవో జయశ్రీ

*చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త*



మండల కేంద్రం శివారు వెంకట్రావుపల్లి(సి) కి చెందిన గోలొండ సరోజన అనే మహిళ ఉపాధి పనులకు వెళ్ళి అస్వస్థకు గురైంది. చికిత్స పొందుతూ గుం ువా రం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన సరోజన తన భర్త సారయ్యతో కలిసి గ్రామ శివారు పెద్ద చెరువులో జరిగిన ఉపాధి హామీ పనులకు ఈ నెల 5న వెళ్ళినట్లు చెప్పారు. అస్వస్థకు గురైన సరోజన ను స్థానిక సివిల్ ఆస్పత్రిలో చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు ఎంజీఎం కు తరలించినట్లు తెలిపారు. అక్కడినుండి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించినప్పటికి నయం కాలేదని చెప్పారు. సరోజన చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు తెలిపారు. వైద్యం కోసం రూ. ఆరు లక్షలు ఖర్చు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మృఉరాలి భర్త సారయ్య కోరుచున్నారు. మృతి చెందిన సరోజన కుటుంబ సభ్యులను ఎంపీడీవో జయశ్రీ, ఏపీవో ఎండి ఆలిమ్ పరామర్శించారు.

# ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

## -రెండు గ్రామాల్లో విషాద ఛాయలు

## -రోధించిన కుటుంబ సభ్యులు

## -రెండు గంటల పాటు ధర్నా

## -పోలీసుల జోక్యంతో ధర్నా విరమణ

*కాటారం, జూన్ 13, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని దామరకుంట సమీపంలో గల దుబ్బపల్లి వద్ద



జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించగా మరొకరు మార్గమధ్యలో మరణించారు. ఇందుకు సంబంధించిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి... దామరకుంట ఆయుష్ దవాఖానలో పనిచేస్తున్న కాపరబోయిన రాజయ్య దామెరకుంట గ్రామానికి చెందిన బాపు ఇద్దరు మోటర్ సైకిల్ పై దామరకుంట నుండి విలాసాగర్ వస్తుండగా, మరో పల్సర్ బైక్ రాజయ్య వస్తున్న మోటర్ సైకిల్ ను ఢీకొట్టింది. ఇద్దరు అక్కడికక్కడే రోడ్డు మీద పడిపోయారు. కింద పడ్డ రాజయ్య వ్యక్తి పైకి లేచే లోపు అదే రహదారిపై వస్తున్న విలాసాగర్ కు చెందిన ఇసుక ట్రాక్టర్ రాజయ్య తలపై నుండి వెళ్ళడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ పై వెనుక కూర్చున్న అయిలాపురం బాపుకు కాలు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయమైంది. చికిత్స కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే అయిలపురం బాపు మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన ఇసుక ట్రాక్టర్ విలాసాగర్ గ్రామానికి చెందినది కాగా ఆగకుండా పరారయ్యారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి సిఐ నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్ చేరుకొని ధర్నాను విరమింప చేపించారు. కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్ లు సంఘటన స్థలాన్ని సందర్శించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు బాధ్యులైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

# నిరుద్యోగులు తమ కలలను సాకారం చేసుకోవాలి

### -ఆత్మన్యూనత భావం వీడాలి
### -ప్రణాళికతో చదివితే పక్కా విజయం
### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*కాటారం, జూన్ 13, ప్రభాతవార్త*



గ్రామీణ నేపథ్యం, పేదరికం, పోటీపరీక్షల సన్నద్ధతకు అడ్డు కాదని, సాధించాలన్న, దృఢ సంకల్పం, పక్కా ప్రణాళికతో, పట్టుదలతో చదివితే విజయం వరిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సహకారంతో కాటారంలోని బిఎల్ఎం గార్డెన్ ల పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే 60 మంది నిరుద్యోగ యువతకు ఎస్పి కిరణ్ ఖరే స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ...పేదరికంతో పోటీ పరీక్షలకు దూరమవుతున్న అటవీ గ్రామాల నిరుద్యోగ అభ్యర్థులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఉత్తమ అధ్యాపకుల చేత శిక్షణ ఉంటుందని, యువత మంచి స్థాయికి చేరుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం పొందడం సులువు కాదని, గట్టిగా ప్రయత్నిస్తే, అసాధ్యం ఏమీ ఉండదనీ ఎస్పి గారు అన్నారు. నిరంతర శ్రమ, అహర్నిశలు కృషిచేసినప్పుడు కోరుకున్న స్థాయికి చేరుకోగలమని ఎస్పి గారు పేర్కొన్నారు. అలాగే నిరుద్యోగ అభ్యర్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ రికగ్నైసిడ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రేస్మా) కాటారం అధ్యక్షులు కొట్టె శ్రీశైలం, కాటారం, మహదేవపూర్ సీఐలు నాగార్జున రావు, రాజేశ్వరరావు, కాటారం, కాళేశ్వరం, కొయ్యూరు, మహాముత్తారం, ఎస్సైలు మ్యాక అభినవ్, భవాని సేన్, నరేష్, మహేందర్, నిరుద్యోగ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

*మొదటి పేజి తరువాయి :*



జిల్లాలో నీటి సౌకర్యం గల రైతులు అందరూ ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ముందుకు రావాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సూచించారు. గురువారం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖకు సంబంధించిన జనగామ మండలం ఎల్లంలలోని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్, ఆయిల్‌ఫామ్ నర్సరీని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి కెఆర్.లత తో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా నర్సరీలో 3.30లక్షల ఆయిల్ ఫామ్ మొక్కలు చాలా ఆరోగ్యంగా మంచి లక్షణాలతో రైతులకు అందించడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అలాగే జిల్లాలో నీటి వనరులు గల రైతులు అందరూ ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ముందుకు రావాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆసక్తిగల రైతులు ఆయిల్ ఫెడ్ క్షేత్రస్థాయి అధికారులు, ఉద్యాన అధికారులు, ఏఈఓలు, ఏఓలను సంప్రదించాలని తెలిపారు.

# ముంపు నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి
### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### వ్యాధుల నియంత్రణకు అధికారులు కృషిచేయాలి
### పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. అనసూయ (సీతక్క)

*ములుగు, జూన్ 13, ప్రభాతవార్త :*

ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. కలెక్టరేట్ మందిరంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ఇలా త్రిపాఠి, ఎస్పీ డా. శబరీష్, ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జీ, పి. శ్రీజ, ఏటూరునాగారం ఎఎస్పీ మహేష్ బిగితే, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వదర సంసిద్ధత, వరద ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వర్షాకాలం అయినందున వరదలు వస్తాయని, త్రాగునీరు కలుషితమవుతుందని, సీజనల్ వ్యాధులు వస్తాయని ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. వర్షాల కారణంగా వరదలు వచ్చే ప్రమాదం ఉందని, అధికారులు స్థానికంగా ఉంటూ స్పెషలాఫీసర్లు సమన్వయంతో వ్యవహరించాలని, ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సీతక్క హెచ్చరించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మాతా శిశు మరణాలు చిన్న పిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టిబి అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానం అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇదే సమావేశంలో కాంట్రాక్టర్లు ప్రస్తుతం జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా చూసేందుకు ఐటిడిఏ ఏటూరునాగరంలో 24/7 కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో 2023 సంవత్సరంలో వరద ముంపును ఎదుర్కొనడానికి ఎలాంటి చర్యలు చేపట్టడం జరిగిందో పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఇరిగేషన్, నేషనల్ హై వే, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఎలక్రిసిటి, ఇంజనీరింగ్ అధికారులు, 9 మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.



# ధరణి పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించాలి

*మొదటి పేజి తరువాయి :*



ధరణిలో ఉన్న పెండింగ్ ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ మాడ్యుల్లలో పెండింగ్‌లో ఉన్న రిపోర్టులను పరిశీలించి సంబందిత నివేదికలు అందజేయాలన్నారు. పరిష్కారానికి ఆస్కారం ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తిచేయాలని అదేవిధంగా పరిష్కారం కాని వాటి నివే దికలను అందించాలన్నారు. తహశీల్దారు కార్యాలయం ద్వారా జారీ చేసిన సర్టిఫికెట్లను జాప్యం లేకుండా త్వరగా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో నర్సింహరావు, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు అధునాతన పద్ధతిలో విద్యాబోధన, మౌళిక సదుపాయాలు, ఉచిత సౌకర్యాలను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని రాఘవాపూర్ పరిధిలోగల ఎంపీయూపీఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారాగుర్తించిన పనులను పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మౌళిక వస తుల పనులను పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పెండిం గ్‌లో ఉన్న మిగిలిన మరమ్మతుల పనులు రెండురోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసి ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు ప్రతీరోజు పాఠశాలకు రావాలని సూచించారు. అలాగే విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిబయట చిన్నారులను బడిలో చేర్చాలని, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల్లో కల్పించేటటువంటి బోధన తదితర విషయాలపట్ల అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడారు. వారితో మీ అందరికి పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందాయా..? మధ్యాహ్న భోజన పథకం కింద గుడ్లు, పాలు, భోజనం అందిస్తున్నారా..? అని కలెక్టర్ అడుగగా మాకు ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేదని అన్ని పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందాయని, పౌష్టికాహారం అందిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల నోడల్ అధికారి కొముర య్య, సంబంధిత సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖకు వినతుల వెల్లువ

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

వరంగల్ ఓ సిటీలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజలను నుంచి వినతులను స్వీకరించారు. మొన్నటి దాకా ఎన్నికల కోడ్ కారణంగా ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించకపోవడంతో పెద్ద ఎత్తున ప్రజలు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్యలున్నా తనను సంప్రదించాలి ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అనంతరం మంత్రి సురేఖకు పలువురు పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

వరంగల్, హనుమకొండలో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో వర్సం మొదలైంది. తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాపనంగా సాధారణం కంటే అధిక వర్షాలు.. తెలంగాణకు మోస్తారు నుంచి భారీ వర్షం సూచనలున్నాయి. ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులతో కూడిన వర్ష సూచన తెలంగాణకు ఎల్లో అలెర్ట్ జారి చేసిన ఐఎండి... హైదరాబాద్‌కు భారీ వర్షన సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

